## మూసీ పునరుజ్జీవనంపై వెనకడుగు లేదు

హైదరాబాద్, మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమానికి ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు విషయంలో ఎవరికైనా అపోహలుంటే నివృత్తి చేస్తామని చెప్పారు. మూసీ పునరుజ్జీవన కార్యక్రమంపై శాసనమండలిలో సభ్యులు మహేశ్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, బల్మూరి వెంకట్ అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెప్పారు. మూసీ ఒడ్డున ఉంటున్న పేదలు, మధ్య తరగతి ప్రజల కోసమే ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. వాళ్లు ఇతరులను నమ్మి మోసపోయారని గుర్తించి వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు- చేస్తున్నం. తెలిసి తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవు. తెలియకుండా ఇబ్బంది పడుతున్న వారికి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. గంగానది, సబర్మతి నది పునరుజ్జీవం కార్యక్రమానికి ఇచ్చినట్లు- మూసీ నదికి కూడా నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే అనేక సార్లు సీఎం కూడా కోరారని చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం గుజరాత్, యూపీలపై చూపిస్తున్న ప్రేమ తెలంగాణ రాష్ట్రంపై చూపించడం లేదని విమర్శించారు. ప్రజలకు కాలుష్యం లేని నీళ్లు, గాలి అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.

# అగ్రనేత


తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి సంపుటి: 10 సంచిక :23 ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ తేది: గురువారం 20-03-2025 పేజీలు:4 వెల: 2.00


## కాంగ్రెస్ అసమర్థతోనే రాష్ట్రంలో కరువు: ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్: ఎండల వల్లే రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. గతేడాది వర్షాలు సమృద్ధిగా పండాయని, ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వాటర్ మేనేజ్‌మెంట్ తెలియకపోవడంతోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో మిషన్ కాకతీయ ద్వారా కేసీఆర్ చెరువులు నింపారన్నారు. ఎండిన పంటలతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలి ఆవరణలో కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ఆయకట్టు కింద ఉన్న పొలాలు కూడా ఎండిపోతున్నాయన్నారు. మార్చిలోనే ఇలా ఉంటే ఏప్రిల్, మే నెలల్లో రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంటుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు కృష్ణా నది నుంచి 10 వేల క్యూసెక్కుల నీళ్ల ఎత్తుకుపోతుంటే చూసస్తూ ఊరుకుంటున్నారని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ అసమర్థత వల్లే రాష్ట్రంలో కరువు వచ్చిందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో వాటర్ ట్యాంకర్లు పెరిగాయని చెప్పారు. కేసీఆర్ రైతుల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించారని, ఆయన మీద కోపంతో ఆ నీళ్ల వాడుకోకపోవడం సరైనది కాదని వెల్లడించారు. ఇప్పటికైనా ఉన్న నీటి వనరులు వాడుకొని రైతులకు నీళ్లు ఇవ్వాలని సూచించారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

## ఇండియా తీసేసి.. భారత్ పెట్టండి! కేంద్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ,రాజ్యాంగాన్ని సవరించి, ఇండియా అనే పదాన్ని "భారత్" లేదా "హిందూస్థాన్"తో భర్తీ చేయాలన్న అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలన్న సుప్రీంకోర్టు ఆదేశాన్ని వెంటనే పాటించాలని ఢిల్లీ హైకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ విషయంపై పిటిషనర్ తమ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడానికి జస్టిస్ సచిన్ దత్తా కూడా అనుమతి ఇచ్చారు. 2020లో సుప్రీంకోర్టు ఈ విషయాన్ని సమీక్షించాలని ప్రభుత్వాన్ని కోరినప్పటికీ, ఎటువంటి చర్య తీసుకోలేదని పిటిషన్‌లో ఆరోపించారు. పేరు మార్పు కోసం అనేక అభ్యర్థనలు వచ్చినా ప్రభుత్వాలు విస్మరించాయని పిటిషనర్ తరఫున న్యాయవాది కోర్టుకు వెల్లడించారు.ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించడం తప్ప వేరే మార్గం లేదనే పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1ని సవరించాలని కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరఫున న్యాయవాది కోర్టును కోరారు. ఇండియా అనే పేరు వలస వారసత్వం అని, ఇది దేశ నాగరికత నైతికతను పూర్తిగా సూచించదని, అయితే భారత్ దాని సాంస్కృతిక, చారిత్రక గుర్తింపులో లోతుగా పాతుకుపోయిందని కోర్టుకు తెలిపారు. నవంబర్ 15, 1948న రాజ్యాంగ సభలో జరిగిన చర్చల సందర్భంగా, దేశాన్ని 'భారత్' లేదా 'హిందూస్థాన్'గా పేరు మార్చడంపై విస్తృతమైన చర్చలు జరిగాయని పిటిషనర్ హైలైట్ చేశారు.అయితే, రాజ్యాంగ



తుది వెర్షన్ రెండు పేర్లను అలాగే ఉంచింది, ఈ విషయం పరిష్కారం కాకుండా వదిలివేసింది. "భారత్ అనేది మన దేశపు ఏకైక పేరు అని నిర్ధారించడం ద్వారా ఇండియా స్థానంలో భారత్ లేదా హిందూస్థాన్ పెట్టాలని పిటిషనర్ కోర్టును కోరారు. 2020లో సుప్రీంకోర్టు ఆదేశాలను కేంద్ర పాటించేలా చూడాలని విన్నవించుకున్నారు. పిటిషన్ నమహా తరఫు సీనియర్ న్యాయవాది సంజీవ్ సాగర్ వాదలతో ఏకీభవించిన ఢిల్లీ హైకోర్టు.. ఇండియా స్థానంలో భారత్ లేదా హిందూస్థాన్ అని పెట్టాల్సిందిగా సుప్రీం తీర్పును అనుసరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## వైసీపీకి మరో షాక్.. ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ రాజీనామా!



అమరావతి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. వైసీపీ పార్టీ, ఎమ్మెల్సీ పదవికి మర్రి రాజశేఖర్ రాజీనామా చేశారు. మర్రి రాజశేఖర్ తన రాజీనామా లేఖను స్పీకర్‌కు పంపించారు.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇప్పటి వరకు నలుగురు ఎమ్మెల్సీలు వైసీపీని వీడారు. ఈ జాబితాలో జయమంగళ వెంకటరమణ, పోతుల సునీత, బల్లి కల్యాణ చక్రవర్తి, కర్రి పద్మశ్రీ ఉన్నారు. తాజాగా మర్రి రాజశేఖర్ రాజీనామాతో వైసీపీకి భారీ షాక్ తగిలింది.

వైసీపీ ఆవిర్భావం నుంచి మర్రి రాజశేఖర్ పార్టీలో ఉన్నారు. 2014లో చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి.. టీడీపీ అభ్యర్థి పత్తిపాటి పుల్లారావుపై ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి విడుదల రజని వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. విడుదల రజనికి టికెట్ ఇవ్వడంతో అసంతృప్తిగా ఉన్న మర్రి రాజశేఖర్‌కు ఎమ్మెల్సీ ఇస్తానని వైసీపీ అధినేత వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. మాట ఇచ్చిన ప్రకారం ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు.మాజీ మంత్రి విడుదల రజినికి ఇటీవల చిలకలూరిపేట వైసీపీ ఇన్చార్జి బాధ్యతలను అధినేత వైఎస్ జగన్ అప్పగించారు. తన సొంత నియోజకవర్గంలో మరలా రజినిని తీసుకురావడంపై మర్రి రాజశేఖర్ తీవ్ర అసంతృప్తి చెందినట్లు తెలుస్తోంది. మర్రి పార్టీని వీడి వెళ్తారని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. చివరకు అదే నిజమైంది. నేడు వైసీపీ పార్టీకి రాజీనామా చేశారు. మర్రి రాజశేఖర్ టీడీపీలో చేరతారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## మేం క్షమాపణ చెప్పాలనడమేంటి?..

విజయవాడ:పాఠశాలల హేతుబద్ధీకరణపై సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేష్, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుధ్ధం కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా వెనుకబడి పోయాయని, 'నాడు-నేడు' పేరుతో విద్యా వ్యవస్థను పతనావస్థకు చేర్చారని టీడీపీ సభ్యులు మండిపడ్డారు.విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించిన మంత్రి లోకేష్ అన్నారు. మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లారనడం సరికాదని, మంత్రి గారికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదని బొత్స పేర్కొన్నారు.'ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు. విద్య ప్రమాణాలు పెంచేందుకు కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నాం. ఐదవ తరగతి పిల్లలు రెండవ తరగతి తెలుగు చదవటానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులపై పూర్తిగా దృష్టి పెట్టాం. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తున్నాం. తరగతి గదుల్లో టెక్నాలజీని జోడించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా క్లాసుల నిర్వహణకు చర్యలు చేపట్టాం. వచ్చే ఏడాది నుంచి తల్లిదండ్రులకు విద్యార్థుల రిపోర్ట్ కార్డులు పంపిస్తాం. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణం' అని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు.లోకేష్ వ్యాఖ్యలపై మండలి విపక్ష నేత బొత్స మాట్లాడుతూ 'గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనటం సరికాదు. మంత్రికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి



నుంచి ఏనాడూ 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భం లేదు. సౌకర్యాలు లేవనడం కరెక్ట్ కాదు. సౌకర్యాలపై సభ్యులందరినీ తీసుకెళ్లి స్టడీ టూర్ పెట్టండి. 2014-19 మధ్య స్కూల్స్ ఎలా ఉన్నాయి, 2019-24 మధ్య ఎలా ఉన్నాయో పెద్దలతో గ్రామసభలు పెట్టి చర్చిద్దాం. ఒక్కో ప్రభుత్వానికి ఒక్కొక్క విధానం ఉంటుంది. తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా ప్రోత్సహించాలన్నదే మా విధానం. ప్రాథమిక విద్య నుంచి టోఫెల్ విద్యను నేర్పించడం.. ఇంగ్లీష్ మీడియంలో ఐబి విద్యను అందించడం.. సెంట్రల్ సిలబస్ సిబిఎస్ఈని ప్రవేశపెట్టాం. మొన్న 80% మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాశారు. కిందిస్థాయి నుంచి కమ్యూనికేషన్ కోసం ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ ను అందుబాటులోకి తెచ్చాం. రేపు ఈ సబ్జెక్ట్ మీద చర్చించాలని మేం కోరాం. ఈరోజు ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇచ్చాం.

## రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

### తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు..రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు..మూల వ్యయం రూ.36,504 కోట్లు

హైదరాబాద్,మార్చి19: 2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ. 3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ. 2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ. 36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు. మరి ఈ బడ్జెట్‌లో

బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించింది: భట్టి

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు భట్టి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సారానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు.

సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సువరిపాలన రథాన్ని వరుగులు పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. అంబేద్కర్ సూచనలను అనుసరిస్తూ ప్రజాపాలన చేస్తున్నామన్నారు. అధికారాన్ని హోదాగా భావించకుండా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారన్నారు. సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం



చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నామని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వరి బోనస్ కింద రూ. 1,206 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు రూ. 12,511 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. త్వరలో 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని. విద్యావ్యవస్థ బలోపేతానికి యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని తీసుకొస్తున్నామన్నారు. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. కులమతాలతో సంబంధం లేకుండా ఇంటిగ్రేటెడ్ సూళ్లలో బోధన ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండనున్నట్లు తెలిపారు. ప్రతి సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పథకం అమలులోకి తీసుకొస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ. 11,600 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి వెల్లడించారు.

## ఆహార కల్తీపై కఠినంగా వ్యవహరిస్తాం!



అమరావతి,ఆహార పదార్థాల్ని కల్తీ చేసే వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన జాతీయ చట్టాల మేరకు రాష్ట్రంలో ఆహార కల్తీని నిరోధించటానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.శాసనసభలో సభ్యులు ఆహార కల్తీపై సంధించిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. మానవ వినియోగానికి సంబంధించిన ఆహార వస్తువుల అమ్మకం, నిల్వ, పంపిణీ దిగుమతుల వంటివాటి నియంత్రణ, పర్యవేక్షణకు సంబంధించి 2006 నాటి ఆహార భద్రత, ప్రమాణాల చట్ట నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ చట్టం రాష్ట్రంలో ఆహార భద్రతా అధికారుల ఆధ్వర్యంలో అమలవుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఆహార భద్రతా కమీషనర్, జిల్లాలోని అధికారులు, ఇతర చట్టబద్ధమైన కార్యనిర్వాహక అధికారులు, అడ్జుడికేటింగ్ అధికారి, ఫుడ్ సేఫ్టీ ట్రిబ్యునల్, ప్రత్యేక కోర్ట్ వంటి విభాగాలు ఈ చట్టం అమలును పర్యవేక్షిస్తున్నాయని వివరించారు. ఆహార భద్రతకు నియమించిన అధికారులు తినుబండారాలను, వారి సంబంధిత అధికార పరిధిలో ఉన్న తయారీదారులు, హెూల్ సేలర్లు, రిటైలర్ల వంటి వారిని క్రమంతప్పకుండా తనిఖీ చేస్తున్నారని చెప్పారు. ఆహార నమూనాలను సేకరించి సమీప ప్రయోగశాలల్లో పరిశీలిస్తున్నారని, 2006 ఆహార భద్రతా ప్రమాణా చట్ట నిబంధనల ప్రకారం సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నారని వివరించారు.కల్తీ ఆహారం తినటం వల్ల మరణిస్తే జైలు శిక్ష ఏడేళ్ల కంటే తక్కువగా వుండరాదని చట్టం నిరందేశించిందని, దీనిని జీవిత ఖైదు వరకూ పొడిగించేందుకు అవకాశం కల్పిస్తోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. దీనితో పాటు రు.10 లక్షలకు పైబడిన జరిమానా కూడా విధించవచ్చన్నారు. ఇప్పటి వరకూ దాదాపు 1,365 చిన్న నేరాల కేసులను, పెద్ద నేరాలకు సంబంధించి 110 కేసులను జాయింట్ కలెక్టర్, అడ్జుడికేటింట్ అధికారి నిర్ణయించారని.. రెండు సందర్భాలలో మొత్తం రు. 1.69 కోట్ల మేర జరిమానా విధించారని మంత్రి సత్యకుమార్ తన సమాధానంలో వివరించారు.

## రాష్ట్రంలో పంటలు ఎండటానికి ఈ సన్నాసి ప్రభుత్వమే కారణం

హైదరాబాద్,ఎండిన వరి పంటతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ ఆవరణలో ఆందోళన చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ తెచ్చిన కరువని విమర్శించారు. రేవంత్ రెడ్డి పాపం రైతన్నలకు శాపం అంటూ నినాదాలు చేశారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే అందాల పోటీలా అంటూ నినదించారు. ఆ తర్వాత మీడియా పాయింట్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా పంటలు ఎండుతున్నయంటే అందుకు ముందు చూపులేని ఈ సన్నాసి ప్రభుత్వం, మూర?పు ప్రభుత్వమే కారణమని అన్నారు. లక్షల ఎకరాల పంటలు ఎండిపోతున్నాయంటే దానికి కారణం రాష్ట్ర ప్రభుత్వమేనని మండిపడ్డారు. ఎండల వలన పంటలు ఎండిపోతున్నాయని ముఖ్యమంత్రి చేతగాని మాటలు చెబుతున్నాడని, అందుకు ముమ్మాటికి కారణం రేవంత్ రెడ్డేనని విమర్శించారు.రేవంత్ రెడ్డి చేతగానితనం, తెలివి లేని తనం, సాగునీటి నిర్వహణ ప్రాజెక్టుల నిర్వహణ చేయలేని తనం వల్లనే పంటలు ఎండిపోతున్నాయని ఆరోపించారు. రైతుల పట్ల, రైతాంగం పట్ల ప్రభుత్వం తన బాధ్యత మర్చిపోయింది కాబట్టి పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఎండిపోయిన ప్రతి ఎకరానికి రూ. 25 వేల చొప్పున పంట పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతన్నలకు నష్టపరిహారం ఇచ్చేందుకు ఈ బడ్జెట్‌లోనే నిధులను కేటాయించాలన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకోవాలని రాష్ట్ర ప్రజల తరఫున తాము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఎండిన పంటల అంశానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు రైతులకు అండగా, భరోసాగా ఉండేందుకు ఆయా ప్రాంతాల్లో తమ పార్టీ పర్యటిస్తుందన్నారు.అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సోయిలేదు, బాధ లేదని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో 480 మందికి పైగా రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదని మండిపడ్డారు. కేసీఆర్ మీద కోపంతో మేడిగడ్డను ఎండబెట్టడం వలన రైతన్నలకు ఇబ్బంది అవుతున్నదని చెప్పారు. కాళేశ్వరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇసుక దోపిడీ చేస్తున్నదని, బ్రోకర్లతో కలిసి ఇసుక వ్యాపారం



చేస్తున్నదని ఆరోపించారు.గోదావరి పరివాహక ప్రాంతంలో పూర్తిగా పంటలు ఎండుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చేష్టలుడికి చూస్తున్నదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవానికి రాష్ట్రంలో అత్యధిక వర్షపాతం నమోదైనా జలాలను వాడుకునే తెలివి ప్రభుత్వానికి లేదన్నారు. కృష్ణా జలాలను వాడుకుని కృష్ణా పరివాహక ప్రాంతంలో సమృద్ధిగా పంటలు పండించామని చెప్పారు. గతంలో సాగునీరు అందిన పంటలు కూడా ఇప్పుడు ఎందుకు ఎండిపోతున్నాయని ప్రశ్నించారు. ఈరోజు తెలంగాణ పంటలను, రైతన్నలను ఎండబెడుతున్నది రేవంత్ రెడ్డి ప్రభుత్వమేనని ఆరోపించారు.కృష్ణ నీటిని 22% కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాడలేదని, అందుకే పంటలు ఎండిపోతున్నాయని కేటీఆర్ విమర్శించారు. రైతన్నలు తమ పంటలను మేకలు, గొర్లకు మేతగా వేసే పరిస్థితి ఉందన్నారు. దేవాదులకు పంపుల నిర్వహణ కోసం రూ. 6 కోట్లు ఇవ్వకపోవడం వలన 600 కోట్లకు పైగా నష్టం జరిగిందని చెప్పారు. లక్షల ఎకరాల పంట దెబ్బతిన్నదన్నారు. ఈ దున్నపోతు ప్రభుత్వం మా నాయకులు లేపే దాకా మొద్దు నిద్ర లేవలేదని, దేవాదుల పంపులను పట్టించుకోలేదని విమర్శించారు. అందుకే ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటున్నామని, రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై ద్వేషంతో తెచ్చిన కరువని అన్నారు.

## సంపాదకీయం

**గురువారం 20-03-2025**

# త్రిభాషా వివాదం

విశ్వంలో ప్రతిదీ అద్భుతమే. మన పుట్టుక, పరిణామం, మెదడు, మాటతో సహా అన్నీ అద్భుతాలే. అద్భుతాల మధ్య జీవించడం అలవాటుగా మారి, వాటిని చటుక్కున గుర్తించం. అలాంటి అద్భుతాలలో మాట్లాడగలగడం ఒకటి. జీవపరిణామక్రమంలో, డెబ్బై వేల సంవత్సరాల క్రితం మనిషిలో మాట జన్యువు అభివృద్ధి చెంది, మాట్లాడడం నేర్చాడని శాస్త్రవేత్తలు అంటారు. మాటలన్నీ భాషగా మారి, ఆ భాష క్రమంగా అనేక భాషలుగా విస్తరించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ రోజున వేల సంఖ్యలో భాషలున్నాయి. ఒక్క మనదేశంలోనే భాషలు, యాసలు కలసి రెండువేలకు పైగా లెక్క కొచ్చాయి. వాటిలో లిపిలేనివీ ఉన్నాయి. తెలుగుతో సహా, కేవలం 22 భాషలనే రాజ్యాంగం గుర్తించింది. ఆ విధంగా భాషల మధ్య స్వాభావికంగానే ఆధిపత్యం, అసమానతలు ఉన్నాయన్నమాట. బ్రిటిష్ పాలనతో ఇంగ్లీషు వచ్చి చేరింది. స్వతంత్రులమయ్యాక దానిని పక్కన పెట్టి దేశీయ మైన ఒక భాషను జాతీయభాషగా చేసుకోవాలన్న ఆలోచన వచ్చి, హిందీ అందుకు అనువుగా కనిపించింది. ఇంగ్లీషును వెంటనే పక్కన పెట్టలేని స్థితిలో పాఠశాల, కళాశాలల స్థాయిలో ఇంగ్లీషు, మాతృభాష, హిందీ అనే త్రిభాషా సూత్రాన్ని కేంద్రం అమలులోకి తెచ్చింది. హిందీని వ్యతిరేకిస్తూ తమిళులు ఉద్యమించడంతో కేంద్రం మెట్టుదిగి ఇంగ్లీషు, తమిళం అనే ద్విభాషాసూత్రాన్ని వారు అమలు చేసుకోడానికి అవకాశమిచ్చింది. ఇప్పుడు మళ్ళీ కేంద్రం త్రిభాషా సూత్రం అమలు దిశగా వివిధ మార్గాలలో తమిళనాడుపై ఒత్తిడి తేవడం ప్రారంభించింది. అది చినికి చినికి పెద్ద రాజకీయ వివాదంగా పరిణమించడం చూస్తున్నాం. ఇదంతా విద్యాలయాల స్థాయిలో మూడు భాషలను నేర్పడం గురించి! నిజానికి భాష, లేదా భాషలు నేర్చుకోవడమనేది ఆసక్తీ, అభిరుచులతోనూబీ అంతకన్నా అత్యవసరంగా ఉపాధితోనూ, అందుకోసం దేశంలోని వివిధ ప్రాంతాలకూ, విదేశాలకూ వెళ్లగలగడంతోనూ ముడిపడినది. జాతీయ సమైక్యత కోసమే అయినా అన్యభాషా బోధనను సిలబస్‌లో భాగం చేసినప్పుడు, అందులో విద్యార్థి ఆసక్తి, అభిరుచులకు బదులు నిర్బంధానిదే పై చేయి అవుతుందనీ, అలాంటి ఏ మొక్కు బడి భాషాభ్యసనమైనా విద్యార్థి దశతోనే ముగిసిపోయి నిరుపయోగమవుతుందనీ, చివరికి తమ అభిరుచికి తగిన, ఉపాధికి సాయపడే భాషకే పరిమితమవుతారనే అభిప్రాయాన్ని తోసి పుచ్చలేం. భాషలే కాదుబీ ఏది నేర్చుకోవడానికైనా ఆసక్తి, అవసరాలే కీలకాలు. భాషాప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడకముందు అధికసంఖ్యాక భాషాజనమూ, సరిహద్దుల్లోని అల్పసంఖ్యాక భాషా జనమూ కూడా మాతృభాషతోపాటు మరికొన్ని భాషలు మాట్లాడే అవకాశం ఉండేది. అది ఆ భాష లపై ఆసక్తికీ, వాటిలో ప్రావీణ్యానికీ దారితీయించి పలువురికి బహుభాషావేత్తలుగా గుర్తింపు నిచ్చింది. వెనకటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుకు తెలుగు, సంస్కృతాలతోపాటు హిందీ, కన్నడం, మరాఠీ, ఉర్దూ, పారశీక భాషల్లో అభినివేశమూ, రచన చేయగలిగిన పాండిత్యమూ ఉండేవి. భారత మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు పదిహేడు దేశ, విదేశభాషలు తెలిసిన పండితుడిగా, రచయితగా ప్రఖ్యాతులు. ఆయన తెలుగు సాహిత్యం గురించి మాట్లాడినంత అనర్గళంగా, మరాఠీ, ఒరియా తదితర భాషా సాహిత్యాల గురించి కూడా మాట్లాడేవారు. వెనకటి పండితులలో వేలూరి శివరామశాస్త్రి, పుట్టపర్తి నారాయణాచార్యులు తదితరులు కూడా బహుభాషావేత్తలుగా ప్రసిద్ధులు. భారతీయభాషలే కాకబీ అనేక యూరోపియన్ భాషలు కూడా తెలిసిన పుట్టపర్తివారు గ్రీకు విషాదాంతనాటకాల నమూనాలో, సుయోధనుడు నాయకుడుగా, ఎలిజబెతెన్ ఆంగ్లంలో 'ది హీరో' అనే రచన చేశారు. విశ్వనాథవారి 'ఏకవీర'ను మలయాళంలోకి అనువదించి, కేరళ ప్రభుత్వ ఆహ్వానంపై మలయాళ పద వ్యుత్పత్తి నిఘంటు సంపాదక వర్గంలో సభ్యులుగా చేరారు. వీరందరినీ బహుభాషావేత్తలను చేసింది అభిరుచి, ఆసక్తులే తప్ప ఇతరేతర నిర్బంధాలు కావు. అవసరమూ, ఆసక్తీ బహుభాషానైపుణ్యాలవైపు నడిపించిన ప్రముఖులలో 19వ శతాబ్దికి చెందిన హైన్రిశ్ ష్లీమన్ ఒకడు. అంతర్జాతీయ వ్యాపారవేత్తే కాకబీ ట్రాయ్, మైసీనియాలలో తవ్వ కాలు జరిపి, తొలితరం పురాతత్వవేత్తలలో ఒకడుగా పేరొందిన ష్లీమన్ –తన మాతృభాష జర్మన్‌కు అదనంగా, గ్రీకు సహా అనేక యూరోపియన్ భాషలను నేర్చుకున్న తీరూ, చూపిన పట్టుదలా స్ఫూర్తిదాయకాలు. రైల్లో ప్రయాణిస్తున్నా, నడుస్తున్నా, ఏ పని చేస్తున్నా అతని పరభాషాభ్యాసం సమాంతరంగా సాగేదిబీ తనున్న లాడ్జిలో, ఆ భాషకు చెందిన శ్రోతకు డబ్బిచ్చి మరీ ఎదురుగా ఉంచుకుని ఆ భాషలో ఉపన్యసించేవాడుబీ అది ఇతరులకు నిద్రాభంగం కలిగించేది కనుక అతను లాడ్జీలు మారవలసివచ్చేది. ప్రేమకు భాషాభేదాలు లేకపోయినా, ప్రేమికుల మధ్య సంభాషణకు భాష తప్పనిసరి. ఆ ఇతి వృత్తంతో జైలు గువో అనే రచయిత్రి చైనీస్%-%ఇంగ్లీష్ నిఘంటువు పేరుతో ప్రేమికుల కోసం నవల రాసింది. అందులో చ్వాంగ్ అనే చైనా అమ్మాయి లండన్ వెళ్ళి ఓ బ్రిటిష్ యువకుడితో ప్రేమలో పడుతుంది. రోజూ కొన్ని ఇంగ్లీష్ మాటలను, వాటి అర్థాలను డైరీలో రాసుకుంటూ, ప్రియుడితో సంభాషించే మేరకు క్రమంగా ఆ భాషలో నేర్పు సాధిస్తుంది. కనుక, పరభాషాభ్యసనానికి అవసరమూ, ఆసక్తీ తోడ్పడినంతగా నిర్బంధం తోడ్పడదు. దేశీయమైన ఒక ఉమ్మడి భాషను నేర్చుకోవడానికి ఇతరేతర మార్గాలు చూడాలిబీ అందులోనూ భాషా ప్రజాస్వామ్యానికి పెద్దపీట వేయాలి.

# తెలుగులో మెయిన్స్ రాస్తే.. మార్కులు వేయరా?




హైదరాబాద్,ప్రభుత్వ నియామక పోటీ పరీక్షలను.. ఆదిలాబాద్ మారుమూల గ్రామం నుండి పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థికి, హైదరాబాద్‌లో ఉంటూ ప్రిపేర్ అయి పరీక్ష రాసే అభ్యర్థికి సమాన అవకాశాలతో పాటు సమానమైన పరిస్థితులు కల్పించాలి. అభ్యర్థి ఏ మీడియంలో పరీక్షలు రాసిన సమాధానాన్ని బట్టి మార్కులు వేయాలి కానీ ఎంచుకున్న మీడియంను బట్టి కాదు.. అదే కదా సమన్యాయం.రాష్ట్రంలో అత్యున్నత ప్రభుత్వ ఉద్యోగాలుగా చెప్పబడే గ్రూప్ –1 మెయిన్స్‌లో తెలుగును క్వాలిఫైయింగ్ పేపర్‌గా పెట్టకపోవడమే ఒక తప్పిదం. అది అలా ఉంచితే ఇంగ్లిష్ మాధ్యమంలో మెయిన్స్ రాసిన అభ్యర్థులకు ఎక్కువ మార్కులు రావడం, తెలుగు మాధ్యమంలో రాసిన వారికి తక్కువ వచ్చినట్టు అభ్యర్థులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తెలుగు మన రాష్ట్ర అధికార భాష, ఈ భాషలో పరీక్షలు రాస్తే మార్కులు వేయకపోతే ఎలా?

అభ్యర్థుల అనుమానాలు తీర్చడానికి..

ఒక వైపు GO –29 వల్ల అన్యాయం జరిగిందని విద్యార్థులు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేస్తుంటే ఈ విషయం రాజకీయమయం అయ్యేంత వరకు టీజీపీఎస్సీ ఎందుకు వివరణ ఇవ్వలేదో వారికే తెలియాలి. మరో వారం రోజుల్లో మెయిన్స్ పరీక్షలు జరుగుతాయన్న నేపథ్యంలో Go –29 ద్వారా ఏ అభ్యర్థికి అన్యాయం జరగదని టీపీసీసీ అధ్యక్షుడు ప్రకటించారు.. దాదాపు 80% మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులే మెయిన్స్‌కి ఉత్తీర్ణులైనట్టు తెలిపారు. మరి ఇదే విషయాన్ని ప్రిలిమ్స్ ఫలితాల వెల్లడి రోజునే టీజీపీఎస్సీ ప్రకటిస్తే బాగుండేది కదా.. అలా చేస్తే అభ్యర్థుల్లో ఉన్న అనుమానాలు కొంతవరకైనా నివృత్తి అయ్యేవి. అసలు గ్రూప్ –1 మెయిన్స్ పరీక్షలు జరుగుతాయా లేదా అన్న అనుమానంతోనే అభ్యర్థులు తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్షల్ని రాయడం జరిగింది.

రీ వాల్యుయేషన్ చేయించాలి!

అయితే, పరీక్ష జరిగిన మొదటి రోజు నుండే ఫలితాలు డిసెంబర్ తొమ్మిదో తేదీన ప్రకటిస్తారని ఒక ప్రచారం, నెల రోజుల్లోనే ఎలా మూల్యాంకనం చేస్తారని మరొక ప్రచారం, ఇన్ని సంఘటనల మధ్య పరీక్షలు రాసిన అభ్యర్థులు తమ కష్టానికి తగ్గ ఫలితం వస్తుందా? లేదా అని ఎదురుచూస్తుంటే మార్చి 10వ తేదీన గ్రూప్–1 మెయిన్స్ ఫలితాలను వెల్లడించారు.. ఎంపికైన వాళ్ళలో ఎక్కువ మంది ఇంగ్లిష్ మీడియంలో రాసిన వాళ్లే ఉన్నారని అభ్యర్థులు ఆందోళన చెందుతున్న తరుణంలో మెయిన్స్ పరీక్షలు రాసిన అభ్యర్థుల్లో ఇంగ్లిషులో 12,323 మంది, తెలుగులో 7829 మంది, ఉర్దూలో 9 మంది ఉన్నారని తెలుపుతూ వివిధ పేపర్లలో వచ్చిన గరిష్ట మార్కుల్ని కూడా ప్రకటించింది. అదే విధంగా వర్గాల వారీగా కూడా మొదటి 500 వరకు ఉన్న వారి సంఖ్యను కూడా తెలపడం జరిగింది. అయితే ఇందులో తెలుగు ఇంగ్లిష్ మీడియంలో రాసిన వాళ్లు ఎందరున్నారో కూడా తెలియజేసే బాధ్యత కూడా టీజీపీఎస్సీ పైన ఉన్నది. ఒకవేళ నిజంగానే ఇంగ్లిష్‌లో రాసిన వాళ్లకు ఎక్కువ మార్కులు వచ్చి తెలుగులో రాసిన వాళ్లకు తక్కువ మార్కులు వస్తే తెలుగులో రాసిన వాళ్ల పేపర్లను రీ వాల్యుయేషన్ చేయించాలన్నదే గ్రూప్ వన్ మెయిన్స్ అభ్యర్థుల ప్రధాన డిమాండ్..

ఇంత తక్కువ మార్కులా?

తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా, కాకతీయ వంటి యూనివర్సిటీల్లో పీజీ, పీహెచ్డీలు చేస్తూ స్వరాష్ట్రం సాధించుకున్నాకే గ్రూప్స్ పరీక్షలు రాస్తామని పోరాడిన విద్యార్థులు చాలా మందికి ఆరో పేపర్ తెలంగాణ ఉద్యమం – రాష్ట్ర ఆవిర్భావంలో 150 మార్కులకు గాను 50 రావడం అంటే అసలు మూల్యాంకనం మీదే అనుమానాలు కలుగుతున్నాయి. యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులు భర్తీ చేయక పుష్కర కాలం దాటింది. కానీ అన్ని పేపర్లను దేశంలోని వివిధ యూనివర్సిటీ అధ్యాపకులతో మూల్యాంకనం చేయించామని టీజీపీఎస్సీ చెబుతోంది. మరి ఆరో పేపర్‌ను ఎవ రితో మూల్యాంకనం చేయించారు? మిలియన్ మార్చ్, వంటా వార్పు, సాగరహారం, చలో అసెంబ్లీ ఇలా ప్రతి పోరాట రూపంలో ప్రత్యక్షంగా భాగస్వాములైన విద్యార్థులు గ్రూప్ వన్ మెయిన్స్ రాస్తే తెలంగాణ ఉద్యమ చరిత్ర పేపర్లో 50–60 మార్కులు రావడం ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తోంది..

తెలుగు విద్యార్థులకు న్యాయం చేయాలి!

తెలుగు మన రాష్ట్ర అధికార భాష, ఈ భాషలో పరీక్షలు రాస్తే మార్కులు వేయకపోతే ఎలా..? సీఎం రేవంత్ రెడ్డి కూడా సర్కారు బడిలో తెలుగు మీడియం చదువుకున్న వ్యక్తేనని చెప్పుకున్నారు కదా, మరి తెలుగుకి ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా..? అన్న అభిప్రాయాల్ని అభ్యర్థులు వ్యక్తం చేస్తున్నరు. పక్కన ఆంధ్రప్రదేశ్ గ్రూప్–1 మెయిన్స్‌లో తెలుగు కనీస అర్హత పరీక్షగా ఉంది. తమిళనాడులో తమిళం రాకుంటే అసలు ఆ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలే రావు. దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర అధికారిక భాషకు ప్రాధాన్యం ఇస్తారు, మరి మన తెలంగాణలో ఏం జరుగుతుందో ప్రభుత్వంతో పాటు పరీక్షలు నిర్వహించే నియామక సంస్థలు ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా టీజీపీఎస్సీ స్పందించి తెలుగు మాధ్య మంలో మెయిన్స్ రాసిన అభ్యర్థులకు న్యాయం చేయాలని తెలంగాణ యువత కోరుకుంటోంది.

# ఆహంకారం, జవాబుదారీతనం : రైల్వే బిల్లు చర్చలో మంత్రి అశ్వనీ వైష్ణవ్


న్యూఢిల్లీ,ఫిబ్రవరిలో న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట తరువాత పెరుగుతున్న రైలు ప్రమాదాలపై విమర్శలను ఎదుర్కొంటున్న కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ తొలిసారి పార్లమెంటులో మాట్లాడారు. రైళ్ల భద్రతను రాజకీయం చేయవద్దన్నారు. తగ్గుతున్న భద్రత గురించి ఆందోళన వెలిబుచ్చిన ప్రతిపక్ష ఎంపీలపై దాడి చేస్తూ యుపిఏ పాలనా కాలంతో పోల్చితే మోడీ ఏలుబడిలో రైల్వే పెట్టుబడులు పెరిగాయన్నారు. అభివృద్ధి చెందిన దేశాలలో రైళ్ల భద్రతలో ఒక అడుగు ముందుకు వేయటానికి రెండు దశాబ్దాలు పడితే తమ ప్రభుత్వం కేవలం ఐదేండ్లలోనే సాధించిందన్నారు. దీన్ని సమర్థించని వారికి దేశం వీడ్కోలు పలుకుతుందన్నారు. రైల్వే సవరణ బిల్లు(2024)పై రాజ్యసభలో చర్చకు జవాబిచ్చిన సందర్భంగా వైష్ణవ్ మార్చి పదవ తేదీన మాట్లాడారు. ఈ బిల్లును డిసెంబరులోనే లోక్‌సభ ఆమోదించింది. ఇండియన్ రైల్వేబోర్డు చట్టం 1905ను ఉపసంహరిస్తూ దానిలోని ఉన్న కేంద్ర ప్రభుత్వ అధికారాలు, విధులకు సంబంధించి 1989లో చేసిన రైల్వే చట్టానికి సవరణ చేశారు. రాజ్యసభలో దీన్ని మూజువాణితో ఆమోదించారు. అంతకు ముందు జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చినపుడు మంత్రి అహంకారంతో మాట్లాడారంటూ ప్రతిపక్షం వాకౌట్ చేసింది, తరువాత సవరణలు ప్రతిపాదించే సమయానికి తిరిగి హాజరైంది.“ ఔను నేను ఒక బ్యూరోక్రాట్, టెక్నోక్రాట్‌నే అయితే ఈ దేశంలో ఏ రాజకీయనాయకుడితో పోల్చుకున్నా నిబద్ధత నాకు తక్కువ లేదు. దానితో మీకు ఏద్కెనా సమస్య ఉంటే వేలెత్తి చూపండి, లేకుంటే మీకు వేలెత్తే అర్హత లేదు ” అని మంత్రి సమాధానంలో మాట్లాడారు.

మీది నిరంకుశాధికారవర్గ మనస్తత్వం !

అంతకు ముందు చర్చలో కాంగ్రెస్ సభ్యుడు వివేక్ తనఖా మాట్లాడుతూ 2023లో బాలాసోర్‌లో 200 మంది మరణించిన రైలు ప్రమాదం నుంచి ఇటీవలి న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ తొక్కిసలాట వరకు జరిగిన ప్రమాదాలను ప్రస్తావించారు. ఒక బ్యూరాక్రాట్‌గా తప్ప మంత్రికి రాజకీయ నిష్కాపట్యం లేదన్నారు.“ మీరు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రేమిస్తారు, మీరు ట్విటర్(ఇప్పుడు ఎక్స్) మీద వెంటనే స్పందిస్తారు, మీకు నిరంకుశాధికార, నవప్రవర్తక మనస్తత్వం ఉంది తప్ప రాజకీయ నిష్కాపట్యం లేదు ” అని విమర్శించారు.“అన్ని రకాల సాంకేతిక పరిజ్ఞానం ఉన్నప్పటికీ ఈ ప్రమాదాలు ఎలా జరుగుతున్నాయి, ప్రతి పండుగలోనూ దీన్ని చూస్తాం, గత పదకొండు సంవత్సరాల్లో మీరు సాధించిందేమిటి ? బాధ్యత కొందరు అధికారులకే పరిమితమా? కుంభేమేళాకు లక్షల మంది వెళతారని అందరికీ తెలుసు, కానీ ఎవరికీ బాధ్యత ఎందుకు లేకపోయింది. రైలు ప్రమాదాలు జరిగినపుడు లాల్ బహదూర్ శాస్త్రి వంటి రైల్వే మంత్రులు రాజీనామా చేశారు, అయితే నేను ఎవరినీ అలా చేయాలని కోరటం లేదు” అని కూడా కాంగ్రెస్ సభ్యుడు అన్నారు.

జవాబుదారీతనంతో ఉండండి !

చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ “ఈ బిల్లు భారతీయ రైల్వేను సంస్కరించటంలో విఫలమైంది, పెరుగుతున్న ప్రమాదాల పట్ల జవాబుదారీతనం కావాలి, చట్టంద్వారా రైల్వేబోర్డు మరింత కేంద్రీకృతం అవుతున్నది, దాని మీద ప్రభుత్వ అదుపు పెరుగుతోంది” అని విమర్శించారు. తృణమూల్ కాంగ్రెస్ సుష్మితా దేవ్ మాట్లాడుతూ అసమర్థత, నిర్లక్ష్యాలపట్ల ఎన్‌డిఏ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవటం లేదనే రాజకీయ సందేశాన్ని ఈ బిల్లు ఇచ్చిందన్నారు. “దేశ పౌరులకు ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు. ప్రమాదం జరిగినపుడు జనాలు చనిపోతున్నారు, గాయపడుతున్నారు, అప్పుడు దాని గురించి ఆలోచిస్తున్నాం, గౌరవ మంత్రి జవాబుదారీతనం ఏమిటి ? 1989 నాటి చట్టం అధికారులను శిక్షించటానికి అవకాశం ఇస్తుంది తప్ప మంత్రిని ఏమీ చేయలేదు, ఎందుకంటే అధికారిక రక్షణ ఉంది. ఒక ప్రజాస్వామ్యంలో ఇలాంటి పరిస్థితిలో గౌరవ రైల్వే మంత్రి రాజీనామా చేయాలని ప్రధాని అడగాలి. 2014, 2023 మధ్య 678 ప్రమాదాలు జరిగాయి, 781 మంది ప్రాణాలు కోల్పోయారు, ఉద్యోగులతో సహా 1,500 మంది గాయపడ్డారు. మన వంటి ప్రజాస్వామిక దేశంలో



జవాబుదారీతనం కావాలని ఇది కోరటం లేదా?” అని దేవ్ ప్రశ్నించారు.న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో తొక్కిసలాట గురించి నిష్పాక్షిక విచారణ జరుగుతున్నదంటూ సీసీటీవీ కెమెరాలను నిలిపివేశారని ఆర్‌జెడి ఎంపీ మనోజ్ కుమార్ ఝా ఆరోపించటాన్ని మంత్రి వైష్ణవ్ ఖండించారు. తాను కెమెరాల్లో నమోద్కెనదాన్ని చూశానని, అది ప్రభుత్వం దగ్గర ఉందన్నారు. “ప్రతి వ్యక్తి, ప్రతి జీవితం ముఖ్యమైనదే, ప్రతి ప్రమాదం దురదృష్టకరం, వాటి మీద రాజకీయాలు చేయవద్దు, మరోసారి జరగకుండా తగిన చర్యలు తీసుకుంటాము” అన్నారు.రైళ్లు ఢీకొనకుండా నివారించే పరికరాలు విఫలమైనట్లు యుపిఏ పాలనా కాలంలో ప్రకటించారు. వాటిని తొలగించాలని 2012లో నిర్ణయించారు. టిఎంసి ఎంపీ దాని గురించి ప్రస్తావించకపోవటానికి కారణం ఆ పరికరాలు విఫలమైనట్లు వారి హయాంలోనే ప్రకటించారని మంత్రి చెప్పారు. “2016లో రక్షణలో నాలుగవ ఉన్నత స్థానంలో ఉన్న కవచ్‌ను మోడీ పూర్తి చేశారు. దానికి మూడు సంవత్సరాలు పట్టింది. కరోనా సమయంలో కూడా దేశమంతటా అన్ని ప్రాంతాలలో ప్రయోగాలు జరిగాయి. అన్ని రకాల అంశాలను దానిలో చేర్చారు, 2021 నుంచి 24వరకు వాటన్నింటినీ పరీక్షించారు, కవచ్ 4.0ను 2024లో ఆమోదించారు. ఇప్పుడు పదివేలు కావాలని ఆర్డర్ పెట్టారు. ఈ విషయాన్ని నేను బాధ్యతాయుతంగా చెబుతున్నాను, అభివృద్ధి చెందిన దేశాలకు 20 ఏండ్లు పట్టినదానిని మేము ఐదు సంవత్సరాల్లోనే చేశాము. దీనిలో మాకు మద్దతు పలికిన వారికి కృతజ్ఞతలు చెబుతాము, చెప్పని వారికి దేశం వీడ్కోలు పలుకుతుంది” అని మంత్రి వ్యాఖ్యానించారు.

రైళ్లు కాదు రీల్స్ !

చర్చ సందర్భంగా సిపిఐ సభ్యుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ మంత్రి రీల్స్ మీద కాకుండా రైళ్ల మీద కేంద్రీకరించాలని కోరారు. ఎన్‌డిఏ పదేండ్ల పాలనా కాలంలో 678 రైలు ప్రమాదాలు జరిగాయని అంటే ఏడాదికి 68 ప్రమాదాలన్నారు. రైల్వే భద్రతకు సంబంధించిన సిబ్బంది పోస్టులలో కనీసం 15శాతం ఖాళీగా ఉన్నాయని వాటి సంగతి చూడాలన్నారు. మంత్రి సమాధానమిస్తూ యుపిఏ కాలంలో ఏటా ఎనిమిది నుంచి పదివేల మధ్య రక్షణకు ఖర్చు చేస్తే తాము భద్రతను పెంచేందుకు ప్రతి ఏటా రు.1.14లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ఈ స్థాయికి పెరిగినప్పటికీ తాము సంతృప్తి చెందటం లేదని, సమస్యలను పరిష్కరించేందుకు మూలాలను కనుగొనేందుకు చూస్తామన్నారు. మంత్రి సమాధానం చెబుతుండగా సంతృప్తి చెందని ప్రతిపక్ష సభ్యులు అహంకారంతో మాట్లాడుతున్నారంటూ నిరసన తెలుపుతూ వాకౌట్ చేశారు. సభ వెలుపల టిఎంసి ఎంపీ దేవ్ మాట్లాడుతూ “ప్రధాని మోడీ, అశ్వనీ వైష్ణవ్ హయాంలో 670కిపైగా ప్రమాదాలు జరిగాయి, 700కు పైగా మరణించగా 1,500 మంది గాయపడ్డారు, ఇటీవలనే న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది మరణించారు. కానీ మా ఆందోళన పట్ల మంత్రి అహంకారంతో మాట్లాడిన కారణంగానే వాకౌట్ చేశాము. రైల్వే మంత్రిత్వశాఖ నిర్లక్ష్యం కారణంగా ప్రజల ఆస్తులు, ప్రాణాలకు సంభిస్తున్న హానిని గుర్తించేందుకు మంత్రి నిరాకరిస్తున్నారు, నిర్మాణాత్మక విమర్శలకు అవకాశం ఇవ్వటం లేదు, అందుకే వాకౌట్ చేశాం, బిల్లుకు మద్దతు ఇచ్చేందుకు తిరస్కరించాం” అని దేవ్ చెప్పారు.

# పంటలు పండించినా దక్కని ధరలు

నిజామాబాద్, వ్యవసాయమే ప్రధాన జీవనాధారమైన జిల్లాలోని రైతులకు యేటా గడ్డు పరిస్థితులే ఎదురవుతున్నాయి. ఏటా అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. ఓ యేడు నష్టం వచ్చినా.. మరో యేడు లాభం రాక పోతుందన్న అతి ధీమాతో పంటలను సాగు చేస్తున్న రైతన్నలను అతివృష్టి, అనావృష్టి, చీడపీడల బెడద, మద్దతుధర కరువై గోస పడుతున్నారు. ప్రస్తుతం పసుపు ధరలు రైతులను దెబ్బతీసాయి. పసుపు బోర్డు ఏర్పాటు చేసినా పెద్దగా లాభం లేదని రైతులే వాపోతున్నారు. దీనిపై అధ్యయనం చేయల్సి ఉంది. పసుపు రైతులు ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. వ్యవసాయం తప్ప మరే ఇతర రంగంలోనూ పరిజ్ఞానం లేకపోవడంతో గత్యంతరం లేక సాగు పనులనే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా పత్తి, సోయా, కంది, శనగ పంటలను సాగు చేస్తుంటారు. జిల్లావ్యాప్తంగా లక్షా 42వేల మంది రైతులు ఉన్నారు. మొత్తం 5లక్షల 75వేల ఎకరా ల సాగుభూమి అందుబాటులో ఉంది. మరో లక్షా ఎకరాల వరకు పోడు భూమి ఉన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలనే పండించడంతో.. యాసంగిలో సాగు విస్తీర్ణం గణనీయంగా పడిపోతోంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతుబీమా పథకా లు అన్నదాతకు అండగా నిలుస్తున్నా.. బిందుసేద్యం, చిన్న నీటి పథకాలపై నిం దూ నిర్లక్ష్యమే కనిపిస్తోంది. అలాగే ఎరువులు, విత్తనాల ధరలపై నియం త్రణ లేకపోవడం, సబ్సిడీలను ఎత్తివేయడంతో పెట్టుబడి ఖర్చులు పెరిగిపోయి రైతన్నలు కుదేలవుతున్నారు. కౌలు రైతుల పరిస్థితి అయితే మరీ దయనీయంగా మారింది. కొనుగోళ్లకు కొర్రీలే..పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని అధికార పార్టీ నేతలు ఆర్భాటాలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి. కొద్ది మొత్తంలో పంటలు కొనుగోలు చేయడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. పత్తి పంట కొనుగోళ్లలోనూ తేమశాతం పేరిట కోతలు విధించడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. అలాగే కంది పంట కొనుగోళ్లలోనూ అధికారులు ఇదే తీరును ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుధర కంటే బయట మార్కెట్‌లోనే ధర ఎక్కువగా ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రైవేట్ వ్యాపారులు మాత్రం వివిధ రకాలుగా కోతలు పెట్టి రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులతో రైతుల కష్టమంతా దళారుల పాలే అవుతోందని అన్నదాతలు వాపోతున్నారు. పాలకులు మారినా.. జిల్లాలో రైతు ఆత్మహత్యలు మాత్రం ఆగడం లేదు. ప్రతియేటా పంట దిగుబడులు చేతికొచ్చిన సమయంలోనే ఎక్కువ మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దిగుబడి రాక కొందరు అప్పుల భారం పెరిగిపోవడంతో, మరికొందరు బెంగపెట్టుకొని ఉసురు తీసుకుంటున్నారు. గతంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కిసాన్‌సెల్‌ను ప్రారంభించినా.. ప్రస్తుతం మున్నాళ్ల ముచ్చటగానే మారింది. జిల్లాలో సాగునీటి వసతి అంతంత మాత్రంగానే కనిపి స్తోంది. రైతులు ఎక్కువగా వర్షాధార పంటలనే సాగు చేస్తు న్నారు. నీటి ఆధారంగా పండించే వరి పంట జిల్లావ్యాప్తంగా వెయ్యి ఎకరాల లోపే ఉందంటే నీటి వసతి ఏ మేరకు ఉందో తెలు స్తూనే ఉంది. జిల్లా వ్యాప్తంగా 5లక్షల 75వేల ఎకరాల సాగుభూమి ఉండగా.. కేవలం 2లక్షల 40వేల ఎకరాలకు మాత్రమే చెరువులు, బావులు, బోరుబావులు, కుంటలు, కాల్వలు, ప్రాజెక్టుల ద్వారా నీటి వసతి అందుతోంది. మిగితా ఎకరాలలో వర్షాధారం ద్వారానే పంటలు పండించాల్సి వస్తుంది. జిల్లాలో ప్రధానంగా సాత్నాల, మత్తడివాగు ప్రాజెక్టులు ఉన్నా.. వాటి కింద కాల్వల పరిస్థితి అధ్వానంగా తయారు కావడంతో సగం ఆయకట్టుకే నీరందించే పరిస్థితి ఏర్పడింది. గత కొన్నేళ్లుగా పెన్‌గంగా నదిపై నిర్మిస్తున్న కోర్టా–చనకా బ్యారేజీకి నిధుల కటకటతో పనులు అసంపూర్తిగానే నిలిచిపోయాయి. అలాగే ఇప్పటికీ కుప్టి ప్రాజెక్టు పునాదులు కూడా పడడం లేదు. ఇదిగో.. అదిగో అంటూ నేతలు ఊరిస్తూ వస్తున్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలి: సంగెపు బొర్రన్న, రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడుఎన్నో ఇబ్బందులతో సతమతమవుతున్న జిల్లా రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి. ప్రభుత్వం ఒకపక్క రైతు ఆత్మహత్యలను నివారించామ ని చెబుతున్నా.. జిల్లాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతూనే ఉన్నారు. సరైన పంట దిగుబడులు రాక కొందరు, చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు ఉసురు తీసుకుంటూనే ఉన్నారు. అరకొరగా బీమా సొమ్మును అం దిస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందే తప్ప, రైతు ఆత్మహత్యల నివారణకు శాశ్వత పరిష్కారం చూపడం లేదు. అలాగే పండించిన పంటలను అమ్ముకునేందుకు కూడా రైతులు పడరాని పాట్లు పడాల్సి వస్తోంది.

# పిల్లలను కాలువలో తోసేసి తండ్రి అదృశ్యం

కోనసీమ,ఇద్దరు పిల్లలను కాలువలోకి తోసేసి తండ్రి అదృశ్యమైన ఘటనతో అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం వెంటూరు గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తండ్రి పిల్లి రాజు గ్రామంలో రెండు కోట్ల రూపాయలు మేరకు అప్పులు కావడంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక అదృశ్యం అయ్యాడు. పిల్లలు సందీప్, కారుణ్యలను రామచంద్రపురం మండలం తొగరువారి సావరం కాలువలో తోసివేసి.. ఆపై అదృశ్యమయ్యాడు. బాలుడు ఎలాగోలా ఒడ్డుకు చేరినా.. ఏడేళ్ల కారుణ్య ప్రాణాలు కోల్పోయింది. మృతదేహాన్ని చూసి తల్లి విజయ శోకంలో మునిగిపోయారు. ఆర్థిక సమస్యలుంటే పరిష్కార మార్గాలు ఉంటాయని.. ఇలా చిన్నారులను తండ్రే ప్రాణాలు తీయాలనుకోవడం పట్ల వెంటూరు గ్రామంలో ఆవేదన వ్యక్తమవుతోంది. చెల్లెలు, తనను స్కూలు నుండి తీసుకుని వెళ్లి చనిపోదామని తండ్రి రాజు చెప్పాడని అంటున్నాడు ఈ ఘటనలో ప్రాణాలతో బయటపడిన కుమారుడు సందీప్. మొదట తనను, తర్వాత చెల్లిని కాలువలోకి తోసివేశాడని చెబుతున్నాడు. తాను కాలువలో ఊస పట్టుకొని ప్రాణాలతో బయటపడ్డానని, చెల్లి కాలువలో మునిగిపోయి చనిపోయిందని చెప్పాడు. ఒక వ్యక్తిని లిఫ్ట్ అడిగి ద్రాక్షారామం పోలీస్ స్టేషన్లో విషయం చెప్పినట్లు సందీప్ తెలిపాడు. గ్రామస్తుల నుండి రెండు కోట్ల రూపాయలకు అప్పులు చేసి.. తీర్చలేక ఆర్థిక ఇబ్బందులతో పిల్లి రాజు అదృశ్యం అయ్యాడని గ్రామస్తులు వాపోతున్నారు. కుమార్తెను చంపివేయటం దారుణమని ఆవేదన చెందుతున్నారు. కూలినాలీ చేసుకుంటూ కష్టపడిన సొమ్ములు దాచుకుంటే.. ఫైనాన్స్ వ్యాపారి రాజు ఈ విధంగా చేశాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో అదృశ్యమైన ఫైనాన్స్ వ్యాపారి పిల్లి రాజు ఏమైపోయాడనేది మిస్టరీగా మారింది. గ్రామస్తులు నుండి అప్పులు తీసుకున్న రెండు కోట్ల రూపాయలు రాజు ఏం చేశాడు, రాజు ఎక్కడున్నాడు? ఎలా ఉన్నాడనే ఆచూకీ తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ద్రాక్షారామం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన పిల్లి రాజు కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## అమెరికా ఫస్ట్ అంటే..అమెరికా మాత్రమే కాదు

న్యూఢిల్లీ,అమెరికా అధ్యక్షులు ట్రంప్ 'అమెరికా ఫస్ట్' పాలసీ అర్థం అమెరికా మాత్రమే అని తప్పుగా అర్థం చేసుకోకూడదని అమెరికా డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ తులసి గబ్బర్డ్ మంగళవారం వ్యాఖ్యానించారు. రైసినా డైలాగ్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. భారత్–అమెరికా సంబంధాన్ని విస్తరించడంలో చాలా అవకాశం ఉందని అన్నారు. గత నెల వాషింగ్టన్ డిసిలో జరిగిన సమావేశంలో ప్రధాని మోడీ, ట్రంప్‌లు ద్వైపాక్షిక సంబంధాలను

## కిలాడీ లేడీ అరెస్టు..విచారణలో బయటపడ్డ ఘోరాలు

వరంగల్,కిలాడీ లేడీని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి, డ్రగ్స్ మత్తులో ఆ లేడీ చేసిన అరాచకాలకు పోలీసులే అవాక్కయ్యారు. కొద్ది రోజుల క్రితం ఓ మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టిన పోలీసులకు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. వరంగల్‌లో ఓ కిలేడీ అరాచకాలు ఒళ్లు గగుర్పొడిచేలా చేస్తున్నాయి. అమాయక ఆడపిల్లలే లక్ష్యంగా ఆమె చేసిన ఘోరాలు సినీ స్టోరీని తలపిస్తున్నాయి. మత్తు మందులకు అలవాటు పడి ముఠాగా ఏర్పడిన వారంతా చేసిన అకృత్యాలు పోలీసులనే అవాక్కయ్యేలా చేస్తున్నాయి. వారు చేసిన దారుణాలు తెలుసుకుంటే ఆడపిల్లలను పాఠశాలలకు పంపాలంటేనే భయం వేస్తుంది. హనుమకొండ జిల్లా దామెర మండలానికి చెందిన ఓ కిలాడీ లేడీ కొంతకాలంగా వరంగల్ మిల్స్ కాలనీలో నివాసం ఉంటోంది. డ్రగ్స్‌కు బానిసైన ఆ లేడీ తనతోపాటు డ్రగ్స్‌కు అలవాటు పడిన ఓ అమ్మాయి, నలుగురు యువకులతో కలిసి ముఠా ఏర్పడింది. సోషల్ మీడియాలో అట్రాక్షన్ కోసం ఫోటోలతో పాటు వీడియోలు పెడుతూ పలువురిని ఈ ముఠా తమ వైపుకు తిప్పుకుంది. మైనర్ బాలికలే లక్ష్యంగా ఈ కిలాడీ లేడీ వరంగల్‌లోని సంపన్నుల కాలనీలు, కార్పొరేట్ పాఠశాలల వద్ద రెక్కీ నిర్వహించేవారు. వరంగల్ పరిధిలో పాఠశాలకు వెళ్లి వచ్చే సమయంలో ఎంపిక చేసుకున్న బాలికలతో మాటలు కలిపి.. వారికి దగ్గరవుతూ ఆ అమ్మాయిలను యువకులకు ఎరగా వేసి.. వచ్చే డబ్బులతో ఈ ముఠా జల్సాలు చేస్తున్నారు. అయితే కిలాడీ లేడీకి డబ్బులు ఇచ్చే మానవ మృగాలు బాలికలు మత్తులో ఉండగా వారిపై అత్యాచారాలు చేసేవారు. బాలికలు పూర్తిగా స్పృహలోకి రాగానే కిలాడీ లేడీ గ్యాంగ్ వారిని ఎక్కడి నుంచి తీసుకువచ్చారో అక్కడే వదిలేసి వెళతారు. ఈ ముఠా దాదాపు ఏడాదిన్నరగా ఇలాంటి పనులు చేస్తూ.. బాలికల జీవితాలను నాశనం చేసింది. కిడ్నాప్ చేసిన బాలికలను ఉమ్మడి వరంగల్ జిల్లాల్లోని పలు ప్రాంతాలతోపాటు పక్క జిల్లాలకు కూడా తరలించినట్లు సమాచారం. అయితే వరంగల్ మిల్స్ కాలనీ పోలీస స్టేషన్ పరిధిలో మూడు రోజుల క్రితం ఓ బాలిక మిస్సింగ్‌తో ఆమె తల్లిదండ్రులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఇంటికి చేరుకున్న బాలికను ఆరా తీయగా తనను ఓ మహిళ కిడ్నాప్ చేసి తీసుకువెళ్లిందని, ఆ తర్వాత తనకు ఏం జరిగిందో తెలియదని, స్పృహలోకి వచ్చాక వదిలేసి వెళ్లారని చెప్పింది. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమెకు డ్రగ్స్ ఇచ్చినట్లు తేలినట్లు సమాచారం. ఆ బాలిక చెప్పిన వివరాలు, ఆనవాళ్లు ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులకు లేడీ గ్యాంగ్ చేస్తున్న అరాచకాలు తెలిసాయి. ఆమెతోపాటు మరో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో దర్యాప్తు చేసిన తమకు ఎన్నో సంచలన విషయాలు వెలుగుచూశాయని పోలీసులు చెబుతున్నారు.

## 50 ఏళ్లకే పెన్షన్ ప్రతిపాదన ఆలోచిస్తాం

అమరావతి,50 ఏళ్లకు పెన్షన్లు ఇచ్చేందుకు పరిశీలన చేస్తున్నాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు యాభై ఏళ్లకే పెన్షన్లు ఇచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచటానికి ఐదేళ్ల సమయం తీసుకుంది. మేము రాగానే వెంటనే ఒక వెయ్యి పెంచాం అని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండలిలో పలువురు సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తొలిసారి పెన్షన్లు మొదలుపెట్టారు. 2014లో పెన్షన్ వెయ్యి నుంచి రెండు వేలకు టీడీపీ ప్రభుత్వం పెంచింది. వృద్ధాప్య పెన్షన్లతో పాటు మత్స్యకార, ట్రాన్స్ జెండర్ పెన్షన్లు కూడా ఇస్తున్నాం. కేవలం మరణించిన వారి పెన్షన్లు మాత్రమే తొలగించాం అని వివరించారు. ఏపీ శాసనమండలిలో పెన్షన్లపై వైసీపీ సభ్యులు ప్రశ్నలు సంధించారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్‌లు ఉన్నాయని, కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయని వైసీపీ ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పేర్కొన్నారు. ఇప్పుడు పెన్షన్లు ఎన్ని తొలగించారని ప్రశ్నించారు. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారని, బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల ప్రశ్నలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో ఇబ్బడిముబ్బడిగా పెన్షన్లు మంజూరు చేసింది. కూటమి అధికారంలోకి వచ్చాక 1.89 లక్షల మందికి తగ్గించారు. బడ్జెట్‌లో ఉన్న పెన్షన్లకి సరిపడా కేటాయింపులు చేయలేదు. మీరు 50 ఏళ్లకే ఇస్తామన్న పెన్షన్లు ఇస్తారా? లేదా?. పెన్షన్ల పరిశీలన అంటూ తగ్గిస్తూ వెళ్తున్నారు. కూటమి నేతలు హామీ ఇచ్చిన విధంగా అర్హులకు పెన్షన్లు ఇవ్వాలని వైసీపీ ఎమ్మెల్సీ ఇజ్రాయేల్ డిమాండ్ చేశారు. 'జగన్ ముఖ్యమంత్రి అయ్యే సమయానికి 53 లక్షల మందికి పెన్షన్లు ఉన్నాయి. కూటమి అధికారంలోకి వచ్చే సమయానికి 65 లక్షలకు పెన్షన్లు పెరిగాయి. ఇప్పుడు పెన్షన్లు తొలగిస్తే ఎన్ని తొలగించారు?' అని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ప్రశ్నించారు. 'యాభై ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. కొత్త ప్రభుత్వం వచ్చి 10 నెలలు గడుస్తున్నా ఇంతవరకూ ఏ ప్రతిపాదన చేయలేదని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేరొన్నారు.

### బెట్టింగ్ ఇన్‌ఫ్లూయెన్సర్లపై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం

హైదరాబాద్,తెలుగు రాష్ట్రాల్లో సెలబ్రిటీలు, యూట్యూబ్ ఇన్‌ఫ్యూయెన్సర్లపై బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయడంతో హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. విష్ణుప్రియ, సుప్రీత, ఇమ్రాన్ ఖాన్ (పరేషన్ బాయ్స్), హర్ష సాయి, రీతూ చౌదరి, టేస్టీ తేజతో సహా మొత్తం 11 మందిపై క్రిమినల్ కేసులు పెట్టారు. కాగా, దీనిపై వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తాజాగా మీడియా సమావేశం నిర్వహించి సంచలన విషయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. "బెట్టింగ్ యాప్స్‌పై ఓ సిటిజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాం. మొత్తం 11 మంది ఇన్‌ఫ్యూ యెన్సర్లపై క్రిమినల్ కేసులు పెట్టాం. నిందితుల సోషల్ మీడియా అకౌంట్లను తనిఖీ చేస్తున్నాం. ఏఏ యాప్స్ ప్రమోట్ చేశారు, ఎలాంటి వీడియోలు పెట్టారనే అంశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ముందుగా ఆధారాలను సేకరించి అనంతరం వారిపై తదుపరి చర్యలు తీసుకుంటాం. వీరంతా బెట్టింగ్ యాప్స్ ద్వారా అధికంగా డబ్బులు సంపాదించవచ్చంటూ నిరుద్యోగ యువతకు ఆశ చూపుతున్నారు. ఇల్లీగల్ బెట్టింగ్ యాప్స్ ఎవరూ ప్రమోట్ చేయవద్దు. ఇమ్రాన్ ఖాన్ అనే యూట్యూబర్ విలువలు లేకుండా గలీజ్ వీడియోలు చేస్తున్నాడు. తన వీడియోల కోసం చిన్నపిల్లలనూ వాడుకుంటున్నాడు. ఇమ్రాన్ లాంటి వ్యక్తులపై నిఘా పెం చాం. ఎవరైనా యువతను తప్పుదోవ పట్టించే విధంగా బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి అమాయకుల జీవితాలతో ఆడుకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. బీజేపీ ఎంపీ డీకే అరుణ నివాసంలో చోరీ కేసులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నాం. దొంగ ఢిల్లీకి చెందిన వ్యక్తిగా గుర్తించాం. అతన్ని ప్రస్తుతం విచారిస్తున్నాం. నిందితుడు ఢిల్లీలో 30కి పైగా ఇళ్లల్లో చోరీకి పాల్పడ్డాడు. హైదారాబాద్‌లో ఇది మొదటి చోరీ ప్రయత్నం. డీకే అరుణ ఇల్లు

# సమస్యలపై స్పష్టత లేని విపక్షాలు !



న్యూఢిల్లీ,పార్లమెంట్ సమావేశాల్లో ప్రజలకు సంబంధించిన అంశాలపై చర్చ సాగడం లేదు. ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఘోరంగా విఫలం అవుతోంది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చకు తేవడం లో ఆ పార్టీ గత కొంత కాలంగా పార్లమెంటులో విఫలం అవుతోంది. ఎంతసేపు కేవలం బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందే తప్ప..సమస్యలను ఆధారంగా చేసుకుని బిజెపిని విమర్శలు చేయడం లేదు. పార్లమెంట్ ఇప్పుడు కాంగ్రెస్, బిజెపిల మధ్య వ్యక్తిగత ఎజెండాగా మారింది. మిగతా విపక్షాలు కూడా అలాగే ఉన్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో గతంలో చక్కటి చర్చ జరిగేది. ప్రభుత్వం కూడా చర్చలకు అవకాశం ఇచ్చేది. ఇప్పుడా పరిస్థితి లేదు. సాదాసీదాగా పార్లమెంట్ సమావేశాలు సాగుతు న్నాయి. ఏ పార్టీ ఎజెండా దానికి ఉంది. దాని ప్రాకరమే సాగుతున్నారు. డిఎంకె హిందీవ్యతిరేకత, డీలిమిటేషన్‌పై పోరాడుతోంది. ఆ అంశాలను ప్రస్తావించి హడావిడి చేసింది. విలువలతో కూడాని రాజకీయాలు నెరిపే బిజెపికి ఇప్పుడు అసత్యాలు మాట్లడడమే అలవాటుగా చేసుకుంది. ఈ పార్టీలో అన్నీ అవలక్షణాలు చోటుచేసుకున్నాయి. కేవలం ఇద్దరి చేతుల్లోనే పార్టీ ఉంది. వారిద్దరే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్పోరేట్ల సలహాలతో వారు చెప్పిన రీతిలోనే పాలన సాగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాము చెప్పిందే వేదం అన్న రీతిలో పార్టీని నడుపుతూ పోతున్నారు. అన్నీ ఘనతలు సాధించామని, భారత్ ఉజ్వలంగా ఉందని గొప్పలకు పోతున్నారు. ఇలాంటి వారికి ఎదుటి వారు చెప్పే నిజాలు చేదుమాత్రగానే ఉంటుంది. దేశంలో నిరుద్యోగం గరిష్ఠానికి చేరింది. సమస్యలపై గొంతుచించుకుని అరిచినా వినిపించుకునే స్థాయిని మోడీ దాటిపోయారు. నిరుద్యోగం పెరిగిందని, ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని నిలదీస్తున్నా సమాధానం ఇచ్చే ధైర్యం మోడీకి లేదు. విపక్ష పార్టీలు నిజాలు అడిగినంతనే బిజెపి అగ్గిమీద గుగ్గిలం కావడం దాని అసహనాన్ని వెల్లడిస్తోంది. ఉద్యోగ కల్పనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విఫలమయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నా ఒప్పుకునే ధైర్యం చేయడం లేదు. దీనికితోడు ఉన్నప్రభుత్వరంగ సంస్థలను నిస్సిగ్గుగా అమ్ముతున్నా..గట్టిగా నిలదీసే నేతలు బిజెపిలో కూడా లేరు. అంతెందుకు పార్లమెంటులో ఏ సమస్యపైనా చర్చించే ధైర్యం కూడా మోడీ చేయడం లేదు. అసలు తమను పట్టించుకున్న పాపాన పోవడం లేదని అన్ని వర్గాలు వాదిస్తున్నా పట్టించు కోవడం లేదు. ఎన్నికల ముందు, పార్లమెంటు సమావేశాల సందర్భంగా నీతి వాక్యాలు చెప్పడంతప్ప సమస్యల కోణంలో చూడడం లేదు. కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏయే రంగాల్లో ఎలాంటి సానుకూల మార్పులు తీసుకు వచ్చిందీ చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసు కోవడం లేదు. రాష్ట్రాలకు ఒరగబెట్టిందీ ఏమీ లేకున్నా గణాంకాలతో వివరించేందుకు పదేపదే ప్రయత్నాలు చేయడంతప్ప మరేమీ లేదు. యోడీ తీసుకుంటున్న నిర్ణయాలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను దెబ్బ తీసింది. చాయ్ అమ్మానని గొప్పుల చెప్పే ప్రధాని మోడీ,గ్రామాల్లో చాయ్ అమ్మేవాళ్లకు కూడా కష్టకాలం తీసుకుని వచ్చారు. ఎంతోమంది ఆర్థిక వేత్తలు, ఆర్థిక నిపుణులు జిఎస్‌టి వల్ల కలిగిన విపరిణామాలను ఏకరువు పెట్టినా పట్టించుకోలేదు. పలు స్వతంత్ర నివేదికలు ఇప్పటికే ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టాయి. నిజానికి ఇది ప్రతి నిరుద్యోగి చేస్తున్న ఆక్రందన. దేశంలో ఉద్యోగాలు రావు. వస్తూత్పత్తి పెరిగినా అనుబంధ రంగాలు బలపడలేదు. వ్యవసాయం దివాళా తీసింది. పండించిన పంటలకు మద్దతు ధరలు రావడం లేదు. పండించిన పంటలను అమ్ముకునే పరిస్థితి లేదు. బలమైన మార్కెటింగ్ వ్యవస్థ లేకుండా పోయింది. ఇందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పత్తి, మిర్చి, పసుపు,వరి పండించిన రైతులే నిదర్శనం. వ్యయసాయానుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి ఉంటే నిరుద్యోగాన్ని తగ్గించుకునే అవకాశం ఉంది. ఉద్యోగాలు కల్పిస్తానని, మేకిన్ ఇండియా అంటూ ఊదరగొట్టడం తప్ప క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. దేశంలో నిరుద్యోగ సమస్య తీర్చే ప్రయత్నాలు జరిగివుంటే పరిస్థితి ఎందుకింత దారుణంగా ఉంటుంది. దీనికితోడు రూపాయి విలువ పడిపోతూ, ద్రవ్యోల్బణం పెరుగుతూ పోతుందే తప్ప అభివృద్ధి గణాంకాలు ముందుకు సాగడం లేదు. పాలనలో కొత్త ఒరవడి తీసుకుని వచ్చి,ప్రజలకు ఆసరాగా అండగా, దేశానికి మంచి చేసేలా చేస్తారని మోడీని నమ్మిన ప్రజలు ఇప్పుడు చేష్టలు ఉడిగి చూస్తున్నారు. దీనిపై బిజెపి పెద్దలు ఆత్మవిమర్శ చేసుకుంటే పార్టీకి, దేశానికి మంచిది. దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు ఎలా సన్నగిల్లాయో లెక్కలుచూస్తే తెలుస్తుంది. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో 7.8శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 5.3శాతం చొప్పున నిరుద్యోగిత ఉందని, సగటున 6శాతం పైనేనని గణాంకాలు తెలుపుతున్నాయి. తీవ్రమైన ఉపాధి లేమి కారణంగా మొన్నటి ఎన్నికల్లో మోదీ విజయావకాశాలను దెబ్బతీసిందని చాలా మంది అంచనాలు వేశారు. అయితే మోడీ మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల్లో గెలవడంతో ఇక తమకు తిరుగులేదన్న ధోరణిలో ఉన్నారు. స్వతంత్ర సంస్థల నోరుకట్టేసి, ప్రభుత్వ సంస్థల నివేదికలను దాచేసి, ఎన్నో అద్భుతాలను సాధించామని చెప్పుకున్నంత మాత్రాన ప్రజలు నమ్ముతారనుకోవడం అవివేకం. అధికారంలోకి వచ్చేముందు కోట్లాది ఉద్యోగ ఉపాధి అవకాశాలు సృష్టిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత కొంతకాలం అవే మాటలతో మేకిన్ ఇండియా పాట కూడా పాడారు. నిజంగానే ఇదే సాకారం కావాలంటే స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి. పంటల కొనుగోలుకు ప్రత్యేక వ్యవస్థ ఏర్పడాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాలి. చైనా ఈ రకమైన విజయాలతోనే ఆర్థికంగా విజయం సాధించిందని వేరుగా చెప్పనక్కరలేదు.

### మహిళను చంపి ముక్కలుగా కోసి...

అనకాపల్లి, ఓ మహిళను చంపి ఆమె శరీర భాగాలను బెడ్‌షీట్‌లో మూటకట్టి కల్వర్టు కిందపడేశారు. ఈ సంఘటన అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బయ్యవరం గ్రామ శివారులో కల్వర్టు కింద ఓ బెడ్‌షీట్‌లో మాంసపు ముద్దలు, రక్తపు మరకలు కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బెడ్‌షీట్‌ను పరిశీలించగా ఓ మహిళ చేయి, కాళ్లు ఉన్నట్టు- గుర్తించారు. మృతురాలి వయసు 40 ఏళ్లు ఉంటాయని పోలీసులు పేర్కొన్నారు.

# ఉపాధి హామీ నిధుల విడుదలకై పార్లమెంటరీ సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ,గ్రామీణాభివృద్ధి శాఖ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన నిధులను పశ్చిమ బెంగాల్‌కు వెంటనే విడుదల చేయాలని కూడా కేంద్రప్రభుత్వానికి స్టాండింగ్ కమిటీ సిఫార్సు చేసింది. అంతేకాకుండా వేతనాలు చెల్లించేందుకు ఆధార్ కార్డ్ తో లింక్ చేయాలన్నది తప్పనిసరి షరతు గా చేయకూడదని సిఫార్స్ చేసింది.న్యూఢిల్లీ: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005(ఎంజిఎన్ఆర్ఇజిఎ)కింద కేంద్ర ప్రభుత్వ వాటా నిధుల విడుదల విషయ లో నిరంతర జాప్యం పై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతేకాకుండా గ్రామీణ వేతనాలపై ద్రవ్యోల్బణం ప్రభావాన్ని తగ్గించడానికి వేతన రేట్లను సవరించాలని సిఫార్సు చేసింది.దేశవ్యాప్తంగా ఒకేరకమైన వేతన రేటును అమలును ప్రభుత్వం పరిగణించాలని సూచించింది.ఈ చట్టం కింద కనీస పని దినాలను 100 నుంచి 150కు పెంచాల్సిందిగా కమిటీ సూచించింది. ఆధార్ ఆధారిత నగదు పంపిణీ పద్ధతిని ఐచ్ఛికంగా మార్చాలని, పశ్చిమబెంగాల్‌కు విడుదల చేయాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని సిఫార్స్ చేసింది.కాంగ్రెస్ ఎంపీ సప్తగిరి శంకర్ ఉలక నేతఅత్వంలోని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ 2024-25 సంవత్సరానికి గాను స్టాండింగ్‌కమిటీ మార్చి 12న సమర్పించిన నివేదిక లో ఈ సిఫార్సులు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖ (గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ), భూ వనరుల శాఖ(గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ), పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖలకు సంబంధించిన గ్రాంట్ల డిమాండ్ల కమిటీ(2025-26)ఐదవ, ఆరవ, ఏడవ నివేదికలను ఈ కమిటీ లోక్‌సభలో సమర్పించింది.

వేతన రేట్ల సవరణ

వివిధ రాష్ట్రాల్లు కేంద్రపాలిత ప్రాంతాలలో వేతన రేట్ల సవరణ, వేతనాలలో అసమానత తమ 'దీర్ఘకాలిక ఆందోళనలలో' ఒకటి అని కమిటీ పేర్కొంది. 'వ్యవసాయ కార్మికుల వినియోగదారుల ధరల సూచిక(సిపిఐఎఎల్)కు ఎంజిఎన్ఆర్ఇజిఎ వేతనాల ప్రస్తుత అనుసంధానం చేసినందువల్ల వ్యవసాయ కార్మికుల జీవితాలలో ధరల ప్రభావాన్ని సరిగ్గా ఖచ్చితంగా ప్రతిబింబించకపోవచ్చు' అని తెలియజేసింది.'ఈ సూచిక ద్రవ్యోల్బణం వాస్తవ ప్రభావాన్ని పూర్తిగా సంగ్రహించలేదని కమిటీ విశ్వసించింది. దీంతో వేతన ఖరారు పద్ధతిని సమీక్షించి, క్షేత్ర స్థాయిలో వాస్తవ ఆర్థిక పరిస్థితులను ప్రతిబింబించేలా ప్రాధాన్యతా ప్రాతిపదికన నవీకరించాలి' అని పేర్కొంది.పథకానికి ప్రారంభం నుంచి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుంది కాబట్టి, అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఒకే విధంగా వేతన రేటు అమలుకై గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ దృష్టి సారించాలని కమిటీ కోరింది.'పథకం కింద వేతన చెల్లింపులలో న్యాయమైన, నిలకడుత్వాన్ని నిర్ధారించడానికి ఇది సహాయపడొచ్చు' అని తెలియజేసింది.ఉపాధి హామీ చట్టం 2006లో నుండి అమలులో ఉంది. ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల హామీ వేతన ఉపాధిని ఈ చట్టం గారంటీ చేస్తోంది.

నిధుల విడుదలలో నిరంతర వాయిదాలు

పథకంలోని కేంద్ర ప్రభుత్వ వాటా నిధుల విడుదల విషయంలో నిరంతరం వాయిదాలు వేస్తోందని కమిటీ గుర్తించింది. ఫిబ్రవరి 15న గ్రామీణాభివృద్ధి శాఖ(డిఆర్‌డి) అందించిన సమాచారం ప్రకారం, వేతన- పథకం కింద సామాగ్రి భాగాలకు రూ.23,446.27 కోట్లు మొత్తం బకాయిలున్నాయని, ప్రస్తుత బడ్జెట్‌లో ఇది 27.26% అని తెలిపింది.'ఇది ప్రస్తుత బడ్జెట్‌లో 27.26%, అంటే కేటాయించిన నిధులలో నాలుగో వంతు కంటే ఎక్కువ. గత సంవత్సరాల



బకాయిలను క్లియర్ చేయడానికి ఈ మొత్తాన్ని దారి మళ్లిస్తున్నారు. అంటే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వాస్తవ బడ్జెట్ రూ. 62,553.73 కోట్లు మాత్రమే అందుబాటులో ఉంటుంది. పథకం సమర్థవంతంగా పనిచేయడానికి, గ్రామీణ దుస్థితిని నివారించడం, జీవనోపాధి భద్రతను నిర్ధారించడం అనే ప్రాథమిక లక్ష్యాన్ని తీర్చే సామర్థ్యాన్ని గణనీయంగా తగ్గిస్తుంది'అని నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది.నిధుల కేటాయింపు, విడుదల, వినిమయం విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్టాండింగ్ కమిటీ అభిప్రాయపడింది. వేతనాలకు, సామాగ్రికి సంబంధించిన కేంద్ర వాటాను సమయానికి విడుదల చేయాలని పేర్కొంది. మున్ముందు రాష్ట్ర ప్రభుత్వంతో మెరుగైన సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించింది.

పశ్చిమ బెంగాల్‌కు నిధుల విడుదల సమస్య

ఈ క్రమంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన టిఎంసి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ నిధులను తమ రాష్ట్రానికి విడుదల చేయాల్సిందిగా డిమాండ్ చేసింది. రాష్ట్రాలకు సరైన నిధులను విడుదల చేయాలని స్టాండింగ్ కమిటీ తన నివేదకలో సిఫార్సు చేసింది.'అర్హత ఉన్నటువంటి అన్ని సంవత్సరాలకు సంబంధించిన సరైన బకాయిలను, ప్రస్తుతం కోర్టులో వివాదం నడుస్తున్న సంవత్సరాన్ని మినహాయించి పశ్చిమ బెంగాల్ పొందాలని కమిటీ సిఫార్సు చేస్తుంది. అదనంగా, ఎటువంటి వాయిదా లేకుండా బకాయి చెల్లింపులను కచ్చితంగా విడుదల చేయాలి. ఎందుకంటే కొనసాగుతున్న గ్రామీణ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకూడదు. లబ్ధిదారులు ఆర్థిక పరిమితుల వల్ల ఇబ్బందిపడకూడదు' అని అది పేర్కొన్నది.2021 నుంచి కేంద్ర బీజేపీ ప్రభుత్వం పశ్చిమబెంగాల్‌కు చెందిన నిధులను నిలిపివేసింది. దీనికి పథకం అమలు సరిగ్గా లేదని కారణంగా చూపింది.

ఆధార్ ఆధారిత చెల్లింపుల నిలుపుదల, పని దినాల పెంపు..

పథకంలో ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థను తప్పనిసరి చేయకూడదని కమిటీ గుర్తించింది. 'దీని వల్ల ఎదురవుతున్న సమస్యలతో అసల్కైన అర్హులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందలేక పోతున్నారని కమిటీ అధ్యయనంలో తేలింది. ఆధార్, జాబ్ కార్డ్‌లోని వివరాల వ్యత్యాసం వల్ల ఉపాధిహామీ కార్మికులను తప్పుగా తొలిగించారని అన్నారు.డిసెంబర్ నెలలో జాబ్ కార్డ్ తొలగింపు విషయంలో తమ పాత్ర లేదని పార్లమెంట్‌లో కేంద్రప్రభుత్వం సమాచారమిచ్చింది. ఇది రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అని తెలిపింది.ఉపాధి హామీ పథకానికి ఆధార్ ఆధారిత చెల్లింపులకు ఎప్పుడైతే జాబ్‌కార్డ్స్ తొలగింపు గురించి ప్రస్థావించారో, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖామంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని స్పందించారు. 'జాబ్‌కార్డ్ తొలగింపులో కేంద్రానికి ఎటువంటి పాత్ర లేదు' అని అన్నారు.

## ధరలతో సామాన్యుల కుదేలు

విజయవాడ,ఏం కొనేటట్టు లేదు.. ఏం తినేటట్టు లేదు.. అన్నచందగా మారింది.ఒక వైపు పప్పు, ఉప్పులు మొదలు కొని ధరలు వరుసగా పెరగడంతో సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. సామాన్యుడి నడ్డి విరిచే విధంగా ధరలు పెంచుకుంటూ పోవడంతో ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం పెంచుతున్న ధరలు సామాన్య ప్రజలను నట్టేట ముంచేలా ఉన్నాయి. కొవిడ్ అనంతర పరిణామాలతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్న ప్రస్తుత తరుణంలో నిత్యావసర ధరలు భారంగా మారుతున్నాయి. మోదీ పాలనలో సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని అనుకున్నాం. కానీ అసలు గరీబోళ్లకే గండి పడేటట్టు ధరలు పెంచుతున్నారు. బియయం మొదలు పప్పులు ఉప్పుల ధరలు అందనంతగా పెరిగి పోతున్నాయి. కూరగాయల ధరలు మండుతున్నాయి.

## లడ్డూలాంటి వార్త

తిరుమల: ఏపీ ప్రజాప్రతినిధులకు కూడా టీటీడీ లడ్డూలాంటి కబురు పంపింది. ఇప్పటివరకు సోమవారం నుంచి గురువారం వరకు మాత్రమే వారి సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు జారీ చేస్తుండగా.. ఇకపై ఆదివారం రోజు కూడా వారి సిఫార్సులేఖలపై బ్రేక్ దర్శనాలు జారీ చేసేందుకు టీటీడీ అంగీకరించింది. మొత్తంగా ఈప్రకటనతో ప్రజాప్రతినిధులకు ఊరట కలిగిందని చెప్పుకోవచ్చు. తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ఇప్పటికే టీటీడీ శుభవార్త అందించింది. ఈ నెల 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖల స్వీకరణ ప్రారంభించేందుకు ఏర్పాట్లు- చేస్తుంది. సోమ, మంగళవారాలలో విఐపి బ్రేక్ దర్శనాలు.. బుధ, గురువారాలలో 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖలపై జారీ చేయనుంది. ఇదే సమయంలో మరోవైపు ఏపీ ప్రజా ప్రతినిధులకు కూడా తీపి కబురు చెప్పింది.. ఇప్పటి వరకు వారానికి నాలుగు రోజులు మాత్రమే సిఫార్సు లేఖలు పరిగణలోకి తీసుకుంటున్న టిటిడి ఇకపై ఏపీ ప్రజా ప్రతినిధులకు సంబంధించిన సిఫార్సులేఖలపై ఆదివారం కూడా వీఐపీ బ్రేక్ దర్శనాలు జారీ చేయనుంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తమ ప్రజా ప్రతినిధుల సిఫార్సులేఖలను తిరుమలలో పరిగణలోకి తీసుకోవాలంటూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లడం.. వెంటనే ఏపీ సీఎం సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖలపై వారానికి రెండు రోజులు బ్రేక్ దర్శనాలు.. మరో రెండు రోజులు విఐపి బ్రేక్ దర్శనాలు జారీ చేయాలంటూ టీటీడీని ఆదేశించడం.. అదే విషయాన్ని తెలంగాణ సీఎంకు తెలియజేయడంతో తెలంగాణ ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం కూడా తిరుమలలో తమ ప్రతినిధిని ఓఎస్డీగా నియమించింది. రెండు రోజుల క్రితం శ్రీవారి దర్శనానికి విచ్చేసిన బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అయితే ఏకంగా అటురాష్ట్ర ప్రభుత్వానికి ఇటు టీటీడీకి అల్టిమేటం ఇచ్చేశారు. రానున్న వేసవిలో తమ సిఫార్సు లేఖలు తెలంగాణ ప్రజలకు జారీ చేస్తున్నామని వాటిని పరిగణలోకి తీసుకోకపోతే తెలంగాణ ప్రజాప్రతినిధులు అందరూ తిరుమలకు చేరుకొని టీటీడీతో తేల్చుకుంటామంటూ హెచ్చరిక జారీ చేశారు. ఇదే అంశం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి వెళ్లడం రెండు రోజుల క్రితం రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగిన శ్రీనివాస కళ్యాణం సందర్భంగా టిటిడి అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సులేఖల స్వీకరణను 24వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లుటిటిడి పత్రిక ప్రకటన విడుదల చేసింది.మరోవైపు సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ఈ వీఐపీ బ్రేక్ దర్శనాలను టీటీడీ ఎలా సర్దుబాటు చేస్తుంది అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## రేవంత్ భట్టి సూపర్ !

హైదరాబాద్,తెలంగాణాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో హాయిగా ఉన్నారు అంటే దానికి కారణం ఆయన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అని అంతా అంటున్నారు. నిజానికి సీఎం క్యాండిడేట్ ఫిగర్ గా ఉన్న భట్టి విక్రమార్క హైకమాండ్ మాట మేరకు ఉప ముఖ్యమంత్రిగా ఉండేందుకు అంగీకరించారు.ఆయనది ఎంతో సుదీర్ఘమైన అనుభవం కలిగిన రాజకీయం పైగా కీలకమైన సామాజిక వర్గానికి చెందిన నాయకుడు. ఆయన ఎంతో సహనంతో ఉంటారు. బాధ్యతల పట్ల ఎంతో నిబద్ధతతో ఉంటారు. కాంగ్రెస్ కి విధేయత ఆయనకు ఒక వరంగా ఉంది. అలాగే ఆయన రేవంత్ రెడ్డికి ఏకంగా కుడి భుజంగా మారిపోయారు. రేవంత్ రెడ్డికి అన్ని విధాలుగా అండగా ఉంటూ ముఖ్యమంత్రి భారాన్ని తాను భరిస్తూ ఒక విధంగా బెస్ట్ జోడీ అయ్యారు. రేవంత్ రెడ్డి అందుకే భట్టిని విపరీతంగా నమ్ముతూ ఆయనకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు.ఆయన ఎపుడు ఢిల్లీ వెళ్ళినా వెంట భట్టి విక్రమార్క ఉండాల్సిందే. ఇద్దరూ హైకమాండ్ వద్ద ఒకే బాటగా ఒకే మాటగా ఉండడం చూసిన ఢిల్లీ పెద్దలు కూడా తెలంగాణాలో సూపర్ అని అనుకుంటున్నారు. ఎందుకంటే ఉప ముఖ్యమంత్రిలో ముఖ్యమంత్రి ఉంది. ఆ పదవిలోకి వచ్చిన వారు తరువాత టార్గెట్ సీఎం కే అంటారు.దాని కోసం కుర్చీ ఎక్కిన మొదటి రోజు నుంచి చేయాల్సిన రాజకీయం చేస్తారు. దాంతో సీఎం ది ఒక వర్గం డిప్యూటీ సీఎం ది మరో వర్గం అన్నట్లుగా ఉంటుంది. పార్టె లో ప్రభుత్వంలో ఇదే తీరు కనిపిస్తుంది. ముఖ్యంగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో ఇది సహజంగా ఉంటోంది.పక్కనే ఉన్న కర్ణాటకలో చూస్తే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ల మధ్య గ్యాప్ చాలానే ఉంది. రెండు శిబిరాలు అయ్యాయన్న వార్తలు ప్రచారంలో ఉన్నాయి. కానీ తెలంగాణాలో అలా కాదు ఒక ఆత్మలా రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క ఉంటున్నారు.తనకు పదవులు కంటే పార్టీ అప్పగించిన బాధ్యతలు ముఖ్యమనుకునే భట్టి ఉండడం రేవంత్ రెడ్డి అదృష్టం అని అంటున్నారు. అలాగే రేవంత్ రెడ్డి కూడా సీనియర్ నేతగా భట్టికి ఎనలేని విలువ ఇస్తున్నరు. ఆయన మాటనే చెల్లుబాటు అయ్యేలా చూస్తున్నారు. కీలకమైన మీటింగులు ఏమైనా ఆయననే అధ్యక్షత వహించమంటున్నారు.. అదే విధంగా పార్టీ ప్రభుత్వంతో కో ఆర్డినేషన్ కూడా భట్టి చూసుకుంటున్నారు. ప్రతిపక్షాలను పిలిచి అఖిల పక్షం మీటింగ్ ని కూడా భట్టి కండక్ట్ చేస్తున్నారు.మరో వైపు చూస్తే తెలంగాణా ఖజానాను బీఆర్ఎస్ పదేళ్ళ కాలంలో దివాళా తీయించింది అని రేవంత్ రెడ్డి తరచూ ఆరోపిస్తున్నారు. నిధులు లేవని అంటున్నారు. కానీ ముఖ్యమంత్రి ఇచ్చే హామీలకు కానీ పథకాలకు కానీ ఏదో విధంగా నిధులను సమకూరుస్తూ భట్టి విక్రమార్క ఎంతో కృషి చేస్తున్నారు.దాంతో రేవంత్ కి చాలా ఈజీ అవుతోంది అని అంటున్నారు. ఈ ఇద్దరి కాంబోని చూసిన వారు నాటి వైఎస్సార్ రోశయ్యల జోడీని గుర్తు చేసుకుంటున్నారు. రోశయ్య వైఎస్సార్ కి పెద్దన్నగా ఉండేవారు. అలాగే రేవంత్ కి భట్టి అన్నగా ఉంటూ అండగా నిలుస్తున్నారు అని కాంగ్రెస్ లోనే అంతా అంటున్న మాటగా ఉంది.

### హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు కోటి జరిమానా

హైదరాబాద్,తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ భీమపాక సంచలన తీర్పు వెల్లడించారు. హైకోర్టును తప్పుదోవ పట్టించిన పిటిషనర్‌కు రూ.కోటి జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన కేసు ఒకటి హైకోర్టు వద్ద పెండింగ్‌లో ఉంది. అయితే ఆ విషయాన్ని దాచిన పిటిషనర్ మరో బెంచ్ వద్ద కొత్త పిటిషన్ వేసి ఆర్డర్ తీసుకున్నాడు. ఈ విషయం ధర్మాసనం దృష్టికి రావడంతో జస్టిస్ నగేశ ఆగ్రహించారు. ఉన్నత న్యాయస్థానాన్నే తప్పుదోవ పట్టించడంపై మండిపడ్డారు. ఓ పిటిషన్ పెండింగ్‌లో ఉండగా మరో బెంచ్ వద్ద రిట్ పిటిషన్ ఎలా వేస్తారంటూ ధ్వజమెత్తారు.

# మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకొస్తాం



న్యూఢిల్లీ: మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేందుకు ప్రభు త్వం కట్టుబడి ఉందని, రాష్ట్రం అభివృద్ధి చెందేందుకు అన్ని విధాలా సహకరిస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. మణిపూర్ బడ్జెట్‌పై జరిగిన చర్చకు మంత్రి రాజ్యసభలో మంగళవారం సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ డబుల్ ఇంజన్ సర్కారు మణిపూర్‌లో హింసను నిర్మూలించలేకపోయిందన్నారు. రాష్ట్రాన్ని ప్రధాని మోదీ సందర్శించకపోవడంపై ప్రతిపక్షాల విమర్శలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. గతంలో హింస జరిగినప్పుడూ ప్రధానులు మణిపూర్‌ను సందర్శించలేదన్నారు. 1993లో మణిపూర్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉండగా నాగాలు, కుకీల మధ్య ఘర్షణల్లో 750 మంది మరణించారని, 350 గ్రామాలను తగులబెట్టారని, అయినా అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావుగానీ, హెూంమంత్రి శంకర్‌రావు చవాన్‌గానీ రాష్ట్రాన్ని సందర్శించలేదని చెప్పారు. మణిపూర్‌పై దృష్టి సాధించడం లేదని ప్రతిపక్షాల విమర్శలనూ ఆమె తిప్పికొట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా బందులు, దిగ్బంధాలతో రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి జనం అల్లాడినా ఏ మంత్రి రాష్ట్రానికి వెళ్లలేదని గుర్తు చేశారు. కానీ, అక్కడ సాధారణ పరిస్థితులు తీసుకురావడానికి తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగానే కేంద్ర మంత్రులు రాష్ట్రంలో పర్యటించారని వెల్లడించారు.ప్రతిపక్షాల కంటే సున్నితంగానే ఆలోచిస్తున్నామని, దేశంలోని ప్రతిరాష్ట్రం గురించి శ్రద్ధ తీసుకుంటున్నామని వెల్లడించారు. మణిపూర్ ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు పూర్తి మద్దతునిస్తున్నామని తెలిపారు. శాంతి నెలకొల్పి తే ఆర్థికంగా మెరుగుపడుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో చెదురుమదురు ఘటనలు మినహా.. మరణాలు, అగ్ని ప్రమాదాలు, కాల్పుల సంఘటనలు, నిరసనల కేసులు తగ్గుముఖం పట్టాయని నిర్మలా సీతారామన్ వెల్లడించారు.శాంతిభద్రతల పరిరక్షణకు 286 కంపెనీల సీఏపీఎఫ్, 137 కంపెనీల ఆర్మీ, అస్సాం రైఫిల్స్.. రాష్ట్ర పోలీసులతో కలిసి పని చేస్తున్నాయన్నారు. ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకుంటున్నారని, జాతీయ రహదారిపై స్వేచ్ఛగా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మణిపూర్ బడ్జెట్ వివరాలను ఆమె సభకు వెల్లడించారు. ఒకరిపై ఒకరు వేలెత్తిచూపుతూ ఉంటే మణిపూర్‌కు ఎవరూ సాయం చేయరన్నారు.

మేకిన్ ఇండియా మంచి ఫలితాలను ఇస్తోంది

మేకిన్ ఇండియా పథకంపై ప్రతిపక్షాల విమర్శలను మంత్రి తోసిపుచ్చారు. మేకిన్ ఇండియా భారత రక్షణ రంగాన్ని నికర ఎగుమతిదారుగా మార్చిందని ఆమె చెప్పారు. తయారీ రంగాన్ని బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని, అవి మంచి ఫలితాలను ఇస్తున్నాయని సీతారామన్ తెలిపారు. తన వాదనను బలపరిచే డేటాను సభకు తెలియజేశారు. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలు మంచి ఫలితాలను ఇచ్చాయని, ఇప్పటివరకూ రూ. 1.5 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాయని, 9.5 లక్షల మందికి ఉపాధినిచ్చాయని చెప్పారు.

తృణమూల్ ఎంపీల వాకౌట్

మణిపూర్ బడ్జెట్‌పై చర్చలో భాగంగా మంత్రి ఇచ్చిన సమాధానంపై తృణమూల్ కాంగ్రెస్ అసంతృప్తిని వ్యక్తం చేసింది. మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ ఆ పార్టీ ఎంపీలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం పార్లమెంటు వెలుపల మీడియాతో మాట్లాడారు. మణిపూర్ బడ్జెట్‌పై మంత్రి ఇచ్చిన సమాధానం కంటితుడుపుగా ఉందని ఎంపీ సుస్మితాదేవ్ అన్నారు. 22 నెలలుగా మణిపూర్ కాలిపోతుంటే అల్లర్లను ఆపడానికి ప్రధాని, హెూంమంత్రి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు

# ఉత్తర తెలంగాణలో ఎండల తీవ్రత..అప్పుడే ఉక్కపోతలతో ఉక్కిరిబిక్కిరి

నిజామాబాద్,ఉత్తర తెలంగాణలో మళ్లీ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. గత రెండుమూడు రోజులులుగా ఎండవేడిమికి తోడు ఉక్కపోతలు మొదలయ్యాయి. ఇన్నాళ్లూ చలితో వణికిపోయిన ప్రజలు తాజాగా ముదురుతున్న ఎండలు చెమటలు పట్టిస్తున్నాయి. జిల్లాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లోనే జనాలు రోడ్లపైకి వస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండతీవ్రత ఎక్కువగా ఉండడంతో ప్రజలు బయటకు రావడంలేదు.రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయి. దీంతో తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి నెలకొంది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో ఉక్కపోత ఎక్కువైంది. మధ్యాహ్నం సమయంలో ఇళ్లల్లో ఉండడమే కష్టమవుతోంది. ఎప్పుడూ ఏప్రిల్ నెలలో ఎండల తీవ్రత పెరిగేది. కానీ ఈసారి ముందుగానే ఎండలు మొదలయ్యాయి. ఉత్తర తెలంగాణలో నిజామబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎండల తీవ్రత అప్పుడే పెరిగింది. గరిష్ఠం 38 డిగ్రీలుగా నమోదు అవుతోంది. ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదైతే రాబోయే ఏప్రిల్, మేలో పరిస్థితులు ఎలా ఉంటాయోనని జనం బెంబేలెత్తి పోతున్నారు. వేసవి సీజన్ ప్రారంభం కావడంతో వ్యాపారాలు ఊపందుకుంటున్నాయి. ఇప్పటికే శీతల పానియాల కేంద్రాలు సిద్ధమవుతుండడంతో కూలర్‌ల తయారీలో వ్యాపారులు నిమగ్నమయ్యారు. ఎండల తీవ్రతకు ముందే ముందస్తుగా కూలర్లను కొనుగోలు



చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. సీజన్ ఊపందుకుంటే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ముఖ్య వ్యాపార కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వేసవి సీజన్‌లో జ్యూస్ వ్యాపారం పెరిగింది. ఎండలు మండుతుండడంతో.. ద్రాక్ష, పైనాఫిల్, అరటి, బత్తాయి, సపోట, పుచ్చకాయ,నిమ్మ, ఆపిల్ పండ్లకు మార్కెట్‌లో గిరాకీ పెరిగింది. చెరకు, లస్సీ, మజ్జిగ, మామిడి, మిక్స్‌డ్ ఫ్రూట్స్ లాంటి పలు రకాల పానీయాల జ్యూస్ సెంటర్లలో లభిస్తున్నాయి.

# ఉనికిని కోల్పోతున్న బిఎస్పీ...



న్యూఢిల్లీ,ఒకప్పుడు యూపీ రాజకీయాలను శాసించిన బీఎస్పీ నామావశిష్టంగా మారిపోవడం విషాదం. బడుగు వర్గాలకు అండగా నిలిచిన పార్టీ మట్టి కరచి పోవడం దేశంలో బడుగులకు గొడుగు లేకుండా పోయింది. దీనికితోడు మాయావతి నాయకత్వం కూడా ప్రభావవంతంగా లేదు. ఇలాంటి సందర్భంలో ఇప్పుడు అన్ని పార్టీలు బిసి జపం చేస్తున్నాయి. ఒకప్పుడు యూపిని ఏలడంతో పాటు, బడుగులకు ఆశాజ్యోతిగా ఉన్న బిఎస్పీ ఇప్పుడు ఉనికి కోల్పోవడం చూస్తుంటే..బడుగులకు కూడా ఆశలు సన్నగిల్లాయా అన్న అనుమానాలు వస్తున్నారు. అంతేగగాకుండా యూపిలో అధికార పీఠానికి దూరంగానే మిగిలిపోయింది. సంక్లిష్ట కుల, ప్రాంత సమీకరణలతో బహుముఖ పోటీ ఉండే యూపీ లాంటి రాష్ట్రం కేవలం బీజేపీ, ఎస్పీల ద్విముఖ పోరుగా మారిపోవడం గమనించాలి. ఈ పోరుతో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)తో పాటు కాంగ్రెస్ కూడా నలిగిపోయింది. దశాబ్దాలుగా లేని విధంగా యూపీలో అధికార పక్షాన్నే రెండోసారి పీఠమెక్కించాయి. గతంలో బిజెపి మద్దతుతో లేదా ఎస్పీ మద్దతుతో అధికారం నడిపిన మాయావతి ఎందుకనో నిస్తేజంగగా మారారు. తాజా రాజకీయాల్లో నామమాత్ర పాత్రకే పరిమితం అయ్యారు. బిఎస్పీ తన పూర్వ ప్రాభవాన్ని పూర్తిగా కోల్పోయింది. ఓటు బ్యాంకును కూడా కోల్పోవడం మాయావతి నాయకత్వ వైఫల్యం తప్ప మరోటి కాదు. కాన్షీరామ్ లాంటి బలమైన నేత ఇప్పుడు బిఎస్పీకి రావాలి. బడుగు బలహీనవర్గాలకు అండగా ఉన్నారన్న ప్రభావం చూపాలి. ధరల పెరుగుదల, ఉపాధి లేమి, రైతు ఉద్యమాలు, మధ్యతరగతి కష్టాలు, అధికారపక్షానికి సాధారణంగా ఎదురయ్యే వ్యతిరేకత లాంటివేవీ బీజేపీ గెలుపును ఆపలేక పోయాయి. భావోద్వేగాలను ప్రేరేపించే అంశాలే ఎన్నికల్లో ప్రతిఫలిస్తున్నాయి. నిజానికి బిఎస్పీ, కాంగ్రెస్ పార్టీల్లోనే బడుగు బలహీన వర్గగాలకు పెద్దపీట దక్కుతుంది. అలాంటిది ఈ రెండు పార్టీలు ఈ ఎన్నికలతో తమ మూలాలను కోల్పోయాయి. బీజేపీ, మోదీ ప్రభంజనాలకు ఇప్పటికైతే తిరుగులేదనే భావనను కలిగించాయి .విభిన్న సమీకరణాల ఎన్నికల రాజకీయాల నిర్వహణలో ప్రస్తుతం దేశంలో మరే పార్టీ దానికి పోటీలో లేవని నిరూపితం అయ్యింది. దీనికితోడు బిజెపిలో ఇప్పుడు బిసిలు,ఎస్సీలకుకూడా తగు ప్రాధాన్యత దక్కుతోంది. కులాల గురించి పోరాడుతున్న వారు సైతం బిజెపి గొడుగుకిందకు చేరుతున్నారు. ఈ ఫలితాలతో బిఎస్పీ ఆత్మపరిశీలన చేసుకోవాలి. నిజానికి బిఎస్పీలో కూడా మాయావతి తిరుగేలని నియంతలా వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఓ రకంగా చెప్పాలంటే బిఎస్పీ, కాంగ్రెస్ ఓటు బ్యాంక్ బిజెపికి మళ్లుతోందని గుర్తించాలి. అదే సందర్భంలో పర్మినెంట్ ఓటు బ్యాంక్ కూడా ఇక ఉండబోదన్న సంకేతాలను గుర్తించాలి. కొత్త ఓటర్ల రాక,యువత ఆలోచనలు మారడం లాంటివి కూడా సంప్రదాయ ఓటుబ్యాంక్‌ను దెబ్బతీస్తున్నాయి. మోదీ పాపులారిటీకి యువత ఆకర్శితులు అవుతున్నారు. ఒక రకంగా ఇది కాంగ్రెస్‌కు,బిఎస్పీలకు మేలుకొలుపు లాంటిది. ఇప్పటికైనా నాయకత్వ లోపాలను సరిదిద్దుకోకపోతే కాంగ్రెస్‌కు భవిష్యత్తు కష్టమే. ఒక్క కాంగ్రెస్‌కే కాదు... ఇతర ప్రతిపక్షాలకూ తాజా రాకీయపరినామాలు పాఠం నేర్పాయి.

# వెండి తెరమీద కనిపించబోతున్న పొలిటికల్ స్టార్స్..!

హైదరాబాద్,ఆ ముగ్గురు హస్తం లీడర్లు. ఇద్దరు ఎమ్మెల్సీలు. ఓ మాజీ ఎమ్మెల్సీ. పొలిటికల్ లైఫ్ లో బిజీబిజీగా ఉంటే లీడర్స్ కాస్త వెండి తెరమీద కనిపించబోతున్నారు. ఆ ముగ్గురిలో ఓ లీడర్ ఆల్రెడీ సినిమాలో నటించి.. ఆ ఇమేజీతో రాజకీయం చేస్తుంటే.. మిగిలిన ఇద్దరు లీడర్లు మాత్రం పాలిటిక్స్‌లో గుర్తింపు వచ్చాక.. సిల్వర్ స్క్రీన్ మీద కనిపించేందుకు తహతహలాడుతున్నారు. ఇద్దరు ఎమ్మెల్సీలు నటించిన సినిమాలు రిలీజ్‌కు రెడీగా ఉండగా.. ఆ మాజీ ఎమ్మెల్యే మూవీ మాత్రం ఉగాదికి మొదలు అవుతుండగా ఆ క్రేజీ పొలిటీషియన్ ఏకంగా వన్ ఇయర్ కాల్ షీట్స్ ఇచ్చేశాడట ఆ మూవీ కోసంఇంతకు ఆ ముగ్గురు పొలిటీషియన్స్ ఎవరు వారి సినిమాల కథేంటిసినీ స్టార్లు రాజకీయాల్లోకి వచ్చి పొలిటికల్‌గా రాణించడం చూశాం. అలాంటి వాళ్లలో విజయశాంతి ఒకరు. రాములమ్మగా వెండితెరమీద ఓ వెలుగు వెలిగిన విజయశాంతి.. రాజకీయాల్లోకి వచ్చాక సినిమాలకు చాలా కాలం దూరంగా ఉన్నారు. చాలా రోజుల తర్వాత ఆ మధ్య మహేశ్‌బాబు నటించిన సరిలేరు నీకెవ్వరు సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఇప్పుడు మళ్లీ సన్ ఆఫ్ వైజయంతి మూవీలో తన యాక్షన్‌తో ఆకట్టుకోబోతున్నారు. ఈ మధ్యే కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీగా ఎంపికైన విజయశాంతి యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులకు ముందుకు రానుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది.

పాన్ ఇండియా లెవల్‌లో వస్తున్న మూవీ..

ఇక మరో కాంగ్రెస్ నేత..లేటెస్ట్‌గా విజయశాంతితో పాటు ఎమ్మెల్సీ అయిన అద్దంకి దయాకర్ కూడా ఓ సినిమాలో నటించారు. ఇప్పటికే ఆ సినిమా షూటింగ్ దాదాపు పూర్తి అయిపోయింది. రిలీజ్‌కు సిద్ధంగా ఉన్న ఇండియా ఫైల్స్ మూవీలో కీలక పాత్రలో నటించారు అద్దంకి దయాకర్. ఉద్యమ కారుడిగా, కాంగ్రెస్ నేతగా ఉన్న అద్దంకి దయాకర్.. ఓ సినిమాలో కీలక పాత్రలో నటించడం..అది త్వరలోనే రిలీజ్ కానుండటం ఆసక్తిరేపుతోంది. ఆయన నటించిన ఇండియా ఫైల్స్ మూవీ పాన్ ఇండియా లెవల్‌లో వస్తుందన్న టాక్‌తో.. ఆ మూవీకి, అద్దంకికి మరింత హైప్ క్రియేట్ అవుతోంది.

ప్రేమ కథా చిత్రంలో ప్రేక్షకుల ముందుకు

%ఇక పాలిటిక్స్ నుంచి సినిమాల్లోకి ఎంట్రీ ఇస్తున్న మరో నేత మాజీ ఎమ్మెల్యే సంగారెడ్డి జగ్గన్న. తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి..పొలిటికల్‌గా ఈ పేరు చాలా పాపులర్. పండుగులు, పబ్బాలు గ్రాండ్‌గా నిర్వహించి పబ్లిక్ అటెన్షన్ గ్రాబ్ చేసే జగ్గారెడ్డి..ఓ ప్రేమ కథా చిత్రంలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆ మూవీ పేరే జగ్గారెడ్డి కావడందాని ట్యాగ్ లైన్ ఎ వార్ ఆఫ్ లవ్ అని ఉండటం ఆసక్తి రేపుతోంది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను కూడా రిలీజ్ చేశారు. వచ్చే ఏడాదిలో రిలీజ్ చేయబోయే ఈ సినిమా షూటింగ్



సంవత్సరం పాటు కొనసాగనుంది. రాబోయే వన్ ఇయర్ జగ్గారెడ్డి ఈ మూవీ షూటింగ్‌లోనే బిజీగా ఉండనున్నారట.లేడీ ఫైర్ బ్రాండ్..రాములమ్మ యాక్టింగ్..ఆమె నటించిన పాత్రల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఇండియా ఫైల్స్ మూవీలో కీలక పాత్రలో యాక్ట్ చేశారు. అయితే వాళ్లిద్దరు నటించిన రోల్స్ కంటే జగ్గన్న పాత్ర సమ్‌థింగ్ డిఫరెంట్‌గా ఉంటుందట. ఓ లవ్ స్టోరీ మూవీలో జగ్గారెడ్డి తన నిజ జీవిత పాత్ర పోషిస్తున్నారు. ఆయన నేపథ్యం, రాజకీయ అరంగేట్రం..ఎలా ఎదగారనేది కూడా మూవీలో చూపించబోతున్నారట.

సీఎం అవడమే తన రాజకీయ లక్ష్యం..

జగ్గారెడ్డి మాస్ లీడర్. మూవీలోనూ ఆయనది మాస్ క్యారెక్టర్ అనే అంటున్నారు. ఓ ప్రేమ జంట పెండ్లికి మాఫియాగా చెలామణీ అయ్యే పెద్దలు అభ్యంతరం చెప్తే .. ప్రేమ జంటకు అండగా ఆ మాఫియాను ఎదిరించే పెద్ద మనిషి పాత్రలో జగ్గారెడ్డి యాక్షన్ ఉంటుందట. సామాజిక నేపథ్యం, దేశ పరిస్థితులపై అద్దంకి దయాకర్ సినిమా చేశారు. విజయశాంతి అయితే ఓ డైరెక్టర్ కోరిక మేరకు క్యారెక్టర్ నచ్చి యాక్ట్ చేశారు. జగ్గారెడ్డి సినిమా మాత్రం ఆల్మోస్ట్ బయోగ్రఫీ అంటున్నారు. సీఎం అవడమే తన రాజకీయ లక్ష్యమని చెప్పుకున్న జగ్గారెడ్డి..నిజ జీవితం ఆధారంగా మూవీ తీసి రాజకీయంగా తన పాపులారిటీని ఇంకా పెంచుకోవాలని ప్లాన్ చేస్తున్నారట.విజయశాంతి రీల్ టు రియల్ పాలిటిక్స్‌లోకి వచ్చి..అప్పుడప్పుడు సినిమాల్లో నటిస్తుంటే..జగ్గారెడ్డి, అద్దంకి దయాకర్ రియల్ పొలిటికల్ లీడర్లుగా ఎస్టాబ్లిష్ అయి..వెండి తెరమీద కనిపించబోతున్నారు. ఈ ముగ్గురిలో జగ్గారెడ్డి సినిమా మాత్రం సరికొత్తగా ఉంటుందనే టాక్ వినిపిస్తోంది. మొత్తం మీద ముగ్గురు కాంగ్రెస్ లీడర్లు..వరుసగా సినిమాల్లో నటించడం అయితే తెలంగాణ పాలిటిక్స్‌లో ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది.

# విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు

అమరావతి,విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసే యోచనలో ఉన్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. 2016లో ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు తీసుకొచ్చామని, అందులోని లోపాలు సరిదిద్ది కొత్త చట్టం తెస్తామన్నారు. ఎన్‌సిసీకి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటుపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించామన్నారు. యువగళం పాదయాత్రలో చేనేతలో కష్టాలు ప్రత్యక్షంగా చూశానని, చేనేత కళాకారులకు ఉచిత విద్యుత్‌కు క్యాబినెట్ ఆమోదం సంతోషాన్నిచ్చిందని మంత్రి పేర్కొన్నారు. ఏపీ అసెంబ్లీలో ప్రైవేట్ విశ్వవిద్యాలయాల సవరణ బిల్లు 2025ను మంత్రి లోకేష్ సభలో ప్రవేశపెట్టారు. బిట్స్ ప్రాంగణాన్ని అమరావతిలో ఏర్పాటు కోసం 70 ఎకరాలను కేటాయిస్తూ నిన్న కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నాం. డీప్ టెక్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళిక చేస్తున్నారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేసే చేయాలని పఏ÷-లాన్ చేస్తున్నాం. 2016లో ప్రైవేట్ యూనివర్సిటీ- బిల్లును తీసుకొచ్చాం. అందులో కొన్ని లోపాలు ఉన్నాయి, వాటిని సరిదిద్ది సరికొత్త చట్టాలను తెస్తాం' అని మంత్రి నారా లోకేష్ చెప్పారు.స్కూళ్లలో ఎన్సీసీతో పాటు- ప్లే గ్రౌండ్స్, ప్రైవేట్ స్కూళ్లలో మౌలిక వసతులపై సభ్యుల ప్రశ్నలకు అసెంబ్లీలో మంత్రి నారా లోకేష్ సమాధానాలు ఇచ్చారు. ఎన్సీసీకి సంబంధించి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు-పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చర్చించామని, త్వరలో ఈ అంశానికి సంబంధించి నిర్ణయం తీస్కుంటామన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో మౌలిక వసతులు, ఇతర అంశాలపై మానిటరింగ్ జరుగుతోందని మంత్రి లోకేష్ బదులిచ్చారు. విద్యకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గతంలో విశాఖలో సెంచూరియన్ యూనివర్సిటీ ఏర్పాటు అయ్యింన్నారు. ప్రైవేటు యూనివర్సిటీల సంస్థాగత మార్పులకు ఉద్దేశించి ఈ సవరణ బిల్లును తీసుకువచ్చామన్నారు. రాష్ట్రంలో విదేశీ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌ల ఏర్పాటు- కోసం కూడా ప్రయత్నం చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతిష్ఠాత్మక బిట్స్ పిలానీ సంస్థకు అమరావతిలో 70 ఎకరాలు కేటాయించా మని.. టాటా లాంటి సంస్థలు కూడా వస్తున్నాయని వివరించారు. డీప్‌టెక్ యూనివర్సిటీ కూడా రాష్ట్రంలో ఏర్పాటు- చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విశాఖలో ఏఐ, స్పోర్ట్స్ యూనివర్సిటీ- రావాల్సి ఉందన్నారు. దేశంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు ఏపీలో ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకుంటామని మంత్రి వివరించారు. ప్రైవేటు- విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ చట్ట సవరణ బిల్లుకు ఏపీ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా రాష్ట్రంలోనే నాణ్యమైన విద్యను అందించేలా సంస్థలను తీసుకురావాలని ఎమ్మెల్యేలు కోరారు. దీనిపై స్పందించిన మంత్రి లోకేశ్.. దేశంలోనే అత్యుత్తమ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు అయ్యేలా చర్యలు చేపడతామన్నారు.



# విజయసాయిరెడ్డికి మరో షాక్



విజయవాడ,మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి మరోసారి షాక్ తగిలినట్టు అయ్యింది.. మరోమారు విజయసాయి రెడ్డికి సీఐడీ అధికారులు నోటీసులు జారీ చేశారు .. ఈ నెల 25వ తేదీన విచారణకు హాజరు కావాలని సాయిరెడ్డికి జారీ చేసిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే ఈ నెల 10వ తేదీన మాజీ రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డికి మంగళగిరి సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేయగా.. మార్చి 12వ తేదీన అంటే.. ఈ నెల 12న సీఐడీ విచారణకు హాజరయ్యారు. కాకినాడ పోర్టు వాటాల బదిలీ కేసులో విజయ సాయిరెడ్డిపై కేసు నమోదు చేశారు.. అయితే, కాకినాడ పోర్టు వాటాలను అక్రమంగా బదిలీ చేయించుకున్నారని విజయసాయిరెడ్డిపై కేవీ రావు ఫిర్యాదు చేసిన విషయం విదితమే.. పోర్టు వాటాల అక్రమ బదిలీపై సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డితో పాటు- విజయ సాయిరెడ్డిపై మంగళగిరి సీఐడీ పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, కాకినాడ సీ పోర్టు షేర్ల వ్యవహారంలో మరోసారి విజయసాయి రెడ్డికి నోటీ-సులు జారీ చేసింది సీఐడీ.. ఈనెల 25వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీ-సుల్లో పేర్కొన్నారు సీఐడీ అధికారులు.. కాగా, గత విచారణలో కాకినాడ సీపోర్టు ప్రైవేటు- లిమి-టె-డ్ అధిపతి కేవీ రావు నుంచి అక్రమంగా వాటాలను బదిలీ చేసుకున్నారన్న ఆరోపణలపై విజయసాయిరెడ్డిని ప్రశ్నించారు సీఐడీ అధికారులు.. 12వ తేదీన ఉదయం 11 నుంచి దాదాపు 3.30 గంటలపాటు- సాయిరెడ్డిపై ప్రశ్నల వర్షం కురిపించారు అధికారులు.. కేవీ రావు ఫిర్యాదు మేరకు విక్రాంత్ రెడ్డి, విజయసాయిరెడ్డి, శరత్ చంద్రారెడ్డి, శ్రీధర్, అరబిందో రియాల్టీ ఇన్ఫ్రాపై కేసు నమోదైన విషయం విదితమే.. ఇక, విచారణ అనంతరం మీడియాతో మాట్లాడిన విజయసాయిరెడ్డి.. అరబిందో వ్యాపార విషయాల్లో నేనెప్పుడూ జోక్యం చేసుకోలేదని స్పష్టం చేశాను.. నా కుమార్తెను వారికివ్వడం తప్ప, అరబిందో సంస్థతో నాకు ఆర్థిక సంబంధాలు లేవని చెప్పాను అని.. విక్రాంత్ రెడ్డి గురించి అడిగితే సుబ్బారెడ్డి కుమారుడిగా తెలుసని చెప్పా.. రూ.500 కోట్ల లావాదేవీలకు సంబంధించి విక్రాంత్ రెడ్డే

# బ్యాంక్ రుణాల అవకతవకలపై ఆందోళన

రాజవొమ్మంగి, బ్యాంకు రుణాలు అవకతవకలపై స్థానిక వెలుగు కార్యాలయం వద్ద మహిళలు మంగళవారం ఆందోళన చేపట్టారు. మండలంలోని తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామానికి చెందిన డ్వాక్రా మహిళలకు రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకులో 33 డ్వాక్రా సంఘాలు ఉండగా అందులో 15 డ్వాక్రా సంఘాలలో సంఘ సభ్యులు అనుమతులు, ఎటువంటి సమాచారం లేకుండా డ్వాక్రా రుణాలు మంజూరు చేసి బ్యాంకు ఖాతాలో జమ చేసి తిరిగి బ్యాంకు వారే తీసుకున్నారంటూ వట్టిగడ్డ గ్రామానికి చెందిన గ్రూపులకు చెందిన సుమారు వందమంది డ్వాక్రా మహిళలు రాజవొమ్మంగి వెలుగు ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టారు. తమకు రుణాలు మంజూరైనట్లు గాని డబ్బులు వేసినట్టుగాని తీసినట్లు- గాని ఏటువంటి విషయాలు తెలియదని మాకు తెలియకుండా బ్యాంకులో లావాదేవీలు ఎలా జరిగాయంటూ ఏపిఎం రామాంజనేయులు, ఎంఎంఎస్ సభ్యులను నిలదీశారు.

ఈనేపథ్యంలో వెలుగు ఏపీఎం రామాంజనేయులు, ఎంఎంఎస్ లీడర్లు స్పందించి బుధవారం తమ ఒట్టిగడ్డ గ్రామంలో సమావేశం ఏర్పాటు- చేసి సమస్యలను తెలుసుకుని చర్యలు చేపడతామని డ్వాక్రా మహిళలకు హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో దూసరపాము ఎంపీటీసీ నల్ల సత్యనారాయణ, ఒట్టిగెడ్డ గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com